Published from Kadapa

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:189 | ఆదివారం | జూన్ 08, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.189 | Sunday | 08 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా

-కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై 12న రాష్ట్రవ్యాప్త విజయోత్సవ ర్యాలీలు

-అదే రోజు అమరావతిలో ఎన్డీయే నేతలు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

-తల్లికి వందనం, అన్నదాత పథకాలు ఈ నెలలోనే, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

-జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో భారీ యోగా కార్యక్రమం

-పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏడాది పాలనపై 12వ తేదీన నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేపట్టాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నేతలకు పిలుపునిచ్చారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ స్థాయిల్లోని పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 12వ తేదీ సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై అమరావతిలో సమీక్షా సమావేశం నిర్వహించాలని

మిగతా 2లో



# మహిళలను అవమానపరిచిన జగన్ క్షమాపణ కోరాలి

-వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజం

-'సాక్షి'లో మహిళలను, అమరావతిని

-కించపరిచారని జగన్‌పై లోకేశ్ ఆరోపణ

-మహిళా లోకానికి జగన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

-అమరావతి దేవతల రాజధాని అని, దాన్ని కించపరిస్తే ఊరుకోబోమని వ్యాఖ్య

-మహిళల జోలికొస్తే కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించినట్లు వెల్లడి

-జగన్ అనే సైతాన్‌ను అమరావతి తరిమిందని ఘాటు విమర్శలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించమని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

మిగతా 2లో



## ఘనంగా బక్రీదు పండుగ వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు. పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గాల కు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కాగ్ లెక్కలతో రాష్ట్ర ఆర్థిక దుస్థితి బట్టబయలైంది: జగన్

ఏప్రిల్ 2025 ఆర్థిక గణాంకాలపై కాగ్ నివేదిక విడుదల

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్న జగన్

జీఎస్టీ వసూళ్లపై ప్రభుత్వ ప్రకటనలకు, కాగ్ లెక్కలకు భారీ తేడా ఉందని వెల్లడి

ఐజీఎస్టీ సర్దుబాటు పేరుతో ప్రభుత్వం వాస్తవాలను దాస్తోందని విమర్శ

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు సంధించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన ఏప్రిల్ 2025 నెలవారీ కీలక సూచికలు తీవ్ర ఆందోళనకరమైన చిత్రాన్ని ఆవిష్కరిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం చేస్తున్న ప్రచారానికి, వాస్తవ ఆర్థిక స్థితిగతులకు పొం తన లేదని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని వివరిం చారు.

జీఎస్టీ వసూళ్లపై ప్రభుత్వ మాయాజాలం

మే 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, 2025 ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి నికర జీఎస్టీ వసూళ్లు రూ. 3,354 కోట్లుగా నమోదయ్యాయని, జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇదే అత్యధికమని గొప్పలు చెప్పుకుంది. సాంకేతికంగా చూస్తే, అన్ని సర్దుబాట్ల తర్వాత వచ్చేదే నికర జీఎస్టీ. అయితే, కాగ్ విడుదల చేసిన 2025 ఏప్రిల్ గణాంకాలు అసలు నిజాన్ని తేటతెల్లం చేశాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెలలోనే, అంటే 2025 ఏప్రిల్ లో, రాష్ట్ర జీఎస్టీ ఆదాయాలు 2024 ఏప్రిల్ తో పోలిస్తే ఏకంగా 24.20% మేర తగ్గుదల చూపించాయి.

మిగతా 2లో

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పితృవియోగం

## పల్లాను ఫోన్ లో పరామర్శించిన సీఎం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఇంట విషా దం నెలకొంది. ఆయన తండ్రి, మాజీ ఎమ్మె ల్యే పల్లా సింహాచలం శనివారం కన్నుమూశారు. ఈ వార్త తెలియగానే ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి పరామర్శించారు. సింహాచలం మరణం పట్ల విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంద ర్భంగా పల్లా సింహాచలం అందించిన సేవలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. పల్లా సింహాచలం మృతి పట్ల రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్ గ్యాంగ్ ఉంది

చంద్రబాబు, లోకేష్‌కు ప్రైవేటు సైన్యంగా కొందరు పోలీసులున్నారు..

పోలీసులు చట్టాలను చేతుల్లోకి తీసుకుంటే సమాజానికే చేటు

కొందరు పోలీస్ అధికారుల వల్ల మొత్తం వ్యవస్థకు చెడ్డపేరు

లక్ష్మీనారాయణను వేధించిన డీఎస్పీపై చర్యలు తీసుకోవాలి

ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలి

రాష్ట్రంలో రాజ్యహింసపై రాష్ట్రపతి, ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు

సజ్జల రామకృష్ణారెడ్డి



ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:

రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు కొందరు పోలీస్ అధికారులు ప్రైవేటు సైన్యంలా పని చేస్తున్నారని, వారితో ఒక ఆర్గనైజ్డ్ క్రై మ్ గ్యాంగ్ తయారయ్యిందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆక్షేపించారు. గుంటూరులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ కార్యకర్త లక్ష్మీనారాయణను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. లక్ష్మీనారాయణను వేధించిన డీఎస్పీపై ప్రభుత్వం వెంటనే విచారణకు ఆదేశించి, తగిన చర్యలు తీసుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.

మిగతా 2లో

## రాహుల్ వ్యాఖ్యలు పూర్తిగా అసంబద్ధం

రాహుల్ గాంధీ మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందన

మహారాష్ట్ర ఎన్నికల్లో 'మ్యాచ్ ఫిక్సింగ్' జరిగిందని రాహుల్ గాంధీ కొత్త ఆరోపణలు

రాహుల్ వ్యాఖ్యలు పూర్తిగా అసంబద్ధమన్న ఎన్నికల సంఘం



గత ఏప్రిల్ నాటి పత్రాన్ని మళ్ళీ విడుదల చేసిన ఈసీ

పోలింగ్ సమయంలో ఏజెంట్ల నుండి తీవ్ర ఫిర్యాదుల్లేవన్న ఎన్నికల సంఘం

ఓటర్ల జాబితాపై కూడా పెద్దగా అభ్యంతరాలు రాలేదని స్పష్టీకరణ

సీసీటీవీ ఫుటేజ్ విడుదల చేయాలని డిమాండ్ చేసిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 'మ్యాచ్ ఫిక్సింగ్' జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన సంచలన ఆరోపణలను భారత ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండిం చింది. ఈ ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమైనవని, నిరాధారమైనవని పేర్కొంటూ గట్టిగా బదులిచ్చింది. ఈ మేరకు గత ఏప్రిల్‌లో ఇచ్చిన వివరణాత్మక పత్రాన్ని మరోసారి విడుదల చేసింది.ఓ ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో రాసిన వ్యాసంలో రాహుల్ గాంధీ, 2024 నవంబరులో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నియామక ప్యానెల్‌ను తారుమారు చేయడం, ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్లను చేర్చడం, ఓటింగ్ శాతాన్ని కృత్రిమంగా పెంచి చూపడం, లక్షిత దొంగ ఓటింగ్ వంటి పలు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ కూటమి ఘోర పరాజయం పాలైందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘం సంతకం లేని, దాటవేసే ధోరణిలో నోట్స్ విడుదల చేసిందని,

మిగతా 2లో

ప్రజాభూమి

## రాహుల్ వ్యాఖ్యలు పూర్తిగా అసంబద్ధం

మొదటిపేజీ తరువాయి

తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా, బూత్‌ల సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అయితే, ఎన్నికల సంఘం రాహుల్ ఆరోపణలను తోసిపుచ్చింది. పోలింగ్ సమయంలో గానీ, ఆ తర్వాత జరిగిన పరిశీలనలో గానీ కాంగ్రెస్ సహా ఏ రాజకీయ పార్టీ ఏజెంట్ల నుంచి కూడా తీవ్రమైన ఫిర్యాదులు రాలేదని ఈసీ స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా సవరణలపైనా పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం కాలేదని, 9.77 కోట్ల ఓటర్లకు గాను కేవలం నామమాత్రపు అప్పీళ్లే దాఖలయ్యాయని గుర్తు చేసింది. కాంగ్రెస్ పార్టీయే రాష్ట్రవ్యాప్తంగా 27,000 మందికి పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించిందని, వారెవరూ ఈ తరహా ఫిర్యాదులు చేయలేదని పేర్కొంది.ఇప్పటికే ఈ అంశాలపై కాంగ్రెస్ పార్టీకి గతేడాది డిసెంబర్ 24న సమగ్ర సమాధానం ఇచ్చామని, ఆ వివరాలు ఈసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపింది. వాస్తవాలను విస్మరించి, పదేపదే నిరాధార ఆరోపణలు చేయడం చట్టబద్ధ పాలనను అపహాస్యం చేయడమేనని ఈసీ వ్యాఖ్యానించింది. భారత ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రపంచస్థాయి ప్రమాణాలతో జరుగుతుందని, ఓటర్ల తీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు ఎన్నికల సంఘాన్ని నిందించడం తగదని హితవు పలికింది.

# సంపాదకీయం

## తాజాగా తగ్గించిన రెపోరేటుతో ఎంత మేలు జరుగుతుంది?




సామాన్యుడు మాత్రమే కాదు సంపన్నుడికి సైతం వాయిదాలతో ఇళ్లను కొనటం మామూలే. ఎంత చెట్టుకు అంత గాలి అన్నట్లుగా.. సంపద పెరిగే కొద్దీ తీసుకునే రుణం పెరుగుతుంది. దానికి తగ్గట్లే ఈఎంఐ కూడా ఉంటుంది. ఇంటి లోన్ తీసుకోకుండా ఇంటిని కొనేటోళ్లు ఇప్పుడున్న పరిస్థితుల్లో నూటికి ఐదుగురు కూడా ఉండరేమో. మరి.. ఇంటి లోన్ ను వాయిదాల పద్ధతిలో చెల్లించే ప్రతి ఒక్కరికి ఊరట కలిగించేలా భారత రిజర్వు బ్యాంక్ రెపోరేట్లను తగ్గించింది. తాజాగా 50 బేసిక్ పాయింట్లు తగ్గించటం ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఊరట కలిగించిందని చెప్పాలి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఇలా తగ్గించటం ఇది మూడోసారి.ఇంటి లోన్ తీసుకునే వేళలో ఫ్లాట్ పద్ధతి లోనూ.. ఫ్లోటింగ్ రేట్ మీదా రుణాలు తీసుకుంటారు. ఫ్లోటిం గ్ రేట్ మీద రుణం తీసుకున్న వారికి తాజాగా సవరించిన వడ్డీ రేటుకు సంబంధించిన ఊరట లభిస్తుంది. 2019 అక్టోబరు ఒకటి తర్వాత జారీ చేసే ఇంటి రుణాలన్నీ దాదాపు ఫ్లోటింగ్ రేటుతో ఉండేవే కావటంతో.. రిజర్వు బ్యాంకు నిర్ణయానికి తగ్గట్లు వడ్డీ రేట్లను తగ్గిస్తాయన్నది తెలిసిందే, కాకుంటే దీనికి సంబంధించి కొంత మొత్తాన్ని బ్యాంకులు ప్రాసెస్ పేరుతో వసూలు చేస్తాయి.. అది వేరే సంగతి.కొత్తగా రుణాలు తీసుకునే వారు తక్కువ వడ్డీకి రుణాలు పొందే వీలుంది. తక్కువ వడ్డీ రేటు నేపథ్యంలో ఎక్కువ మొత్తం రుణాన్ని పొందే వీలుంది. ఆర్ బీఐ రెపో రేట్ ను తగ్గించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరి ముందు రెండు ఆప్షన్లు ఉంటాయి. అందులో ఒకటి తగ్గిన వడ్డీ రేటుకు తగ్గట్లు ఈఎంఐ తగ్గించుకోవటం.. రెండోది కాల వ్యవధిని తగ్గించుకోవటం. నిపుణుల సూచనల ప్రకారం చూస్తే.. రెండో ఆప్షన్ ను ఎంపిక చేసుకోవటం మంచిదని చెబుతారు. ఎందుకంటే.. ఈఎంఐలు తీర్చాల్సిన గడువు తగ్గితే.. ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకునే వీలుంటుంది. ఇంతకూ తాజాగా తగ్గించిన రెపోరేటుతో ఎంత మేలు జరుగుతుంది? అన్న విషయానికి వస్తే.. ఒక ఉదాహ రణ ద్వారా ఈ విషయాన్ని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్లు అంటే.. 240 నెలల కాల వ్యవధికి రూ.25లక్షల రుణాన్ని తీసుకున్నారని అనుకుం దాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50 శాతం ఉంది. అంటే నెలకు రూ.21,696 అవుతుంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు మూడు దఫాల్లో వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో ఈఎంఐ రూ.20,140 కు తగ్గుతుంది. అంటే.. నెలకు రూ.1556 మేరకు తగ్గుతుంది.దీర్ఘకాలంలో దాదాపు రూ.3.6 లక్షల మేర తగ్గే వీలుంది.ఇలాంటి వేళ ఇప్పుడు కట్టే ఈఎంఐను యథా తథంగా ఉంచేసి.. కాలవ్య వధి మార్చుకుంటే చెల్లింపుల గడువు మూడేళ్లు తగ్గుతుంది. అంటే మొత్తం 240 నెలల కాల వ్యవధికి తీసుకున్న రుణానికి ఆర్ బీఐ తగ్గించిన వడ్డీ రేట్ల పుణ్యమా అని ఈ లోన్ 206 నెలల్లో కట్టేయొచ్చు. అంటే.. వడ్డీ భారం దాదాపు రూ.7.40 లక్షల వరకు తగ్గే వీలుంది.అయితే.. ఇక్కడో పాయింట్ ను తప్పనిసరిగా ప్రస్తావించాలి. ఆర్ బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత త్వరగా తమ వినియోగదారులకు అమలు చేస్తారన్నది కూడా ఆధారపడి ఉంటుంది. కొన్ని బ్యాంకులు కొంత ఆల స్యంగా స్పందిస్తాయి. మరికొన్ని బ్యాంకులు మాత్రం వెంటనే రియాక్టు అవుతుంటాయి. మీ బ్యాంకుల్ని సంప్రదించటం ద్వారా మరిన్ని వివరాల్ని తెలుసుకునే వీలు ఉంటుంది.

## పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపిం చామని, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించారు.

వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు: ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నానని, ప్రతి సమాచారాన్ని తెప్పించుకుంటున్నానని వివరించారు. బాగా పని చేసిన వారికి ప్రోత్సహిస్తానని, పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటానని హెచ్చరించారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పని చేయాలని, ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచాం కదా అని ఎవరైనా ఓవర్ కాన్ఫిడెన్స్‌కు పోతే వారికే ఎక్కువ నష్టం జరుగుతుందని తేల్చిచెప్పారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు అనేది తన ఆలోచన అని అధినేత వెల్లడించారు.

గత ప్రభుత్వాన్ని భరించలేకే మనల్ని గెలిపించారు: అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు అన్ని రకాలుగా గమనిస్తుంటారు కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలుముకుందని ధ్వజమెత్తారు. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారని గుర్తు చేశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారని మండిపడ్డారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని అసమర్థ పాలనతో పాతాళానికి తొక్కేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయన్న చంద్రబాబు, గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా ఓట్లువేసి గెలిపించారని స్పష్టం చేశారు.

త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు: శాశ్వతంగా ప్రజలు మనతో ఉండేలా చూసుకుంటూ మరింత నమ్మకాన్ని కలిగించాలని అభిప్రాయపడ్డారు.

ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు చేసి నివేదికలు తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. మంచి చేస్తే అభినందించి ప్రోత్సహిస్తానని, అవకాశాలు కల్పిస్తానని, తప్పు చేస్తే మాత్రం దూరం పెడతానని ఇందులో రాజీ లేదనే విషయాన్ని బాగా అర్థం చేసుకోవాలని తేల్చిచెప్పారు. ఏ ఒక్కరి చర్యల వల్ల వ్యవస్థకు నష్టం జరుగుతుంది అంటే అంగీకరించేది లేదని వెల్లడించారు. ఒకరిద్దరి వల్ల అక్కడక్కడా నష్టం కూడా జరుగుతోందని గుర్తు చేశారు. కొన్ని సందర్భాల్లో అడ్మినిస్ట్రేషన్‌లో తప్పుల వల్ల, అధికారుల తీరు వల్ల కూడా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. మంత్రులు ఈ విషయంలో మరింత బాధ్యతగా ఉండాలని సూచించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని హెచ్చరించారు. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తానన్నారు.

ఈనెల 12 లేదా 14లోపే తల్లికి వందనం: రాక్షసుల్లా ప్రవర్తిస్తూ ఎవరు ఎంత అడ్డు పడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదని వివరించారు. ఈ నెల 12 లేదా 14వ తేదీలోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 5 లక్షల కోట్ల పెట్టుబడులకు పాలనా అనుమతులు ఇచ్చామని, తద్వారా 4.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిపై కట్టిన ఏ ఒక్క ప్రాజెక్టునూ తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించలేదని చంద్రబాబు గుర్తు చేశారు. పోలవరం బనకచర్ల అనుసంధానంపై కొందరు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ యోగా డే నిర్వహణలో పార్టీ శ్రేణులు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళలను అవమానపరిచిన జగన్ క్షమాపణ కోరాలి: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామని హెచ్చరించారు. దేవతల రాజధాని అమరావతి దెయ్యం జగన్ పని పడుతుందని ఎద్దేవా చేశారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిం చారని గుర్తు చేశారు. మహిళల్ని అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. జగన్ మీడియా సాక్షిలో అంత ఘోరంగా మహిళల్ని అవమానించారని ఆవేదన వ్యక్తంచేశారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది తమ మీదే పడుతుందని ఆక్షేపించారు.

అమరావతిపై విషం చిమ్మితే: అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తమ తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానేనని లోకేశ్ స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని గుర్తు చేశారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని వెల్లడించారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని తేల్చిచెప్పారు.కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని లోకేశ్ గుర్తు చేశారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని హెచ్చరించారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతామని, ఆడపిల్లలా ఏడొద్దు, తామేమీ గాజులు తొడుక్కోలేదు వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని తెలిపారు.

జగన్, అతని పేటీఎం బ్యాచ్‌ది పైశాచిక ఆనందం: రాజధాని అమరావతిపై జగన్, అతని పేటీఎం బ్యాచ్ ది పైశాచిక ఆనందమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. రాజధాని మహిళల్ని కించపరిచే మీరు అసలు తినేది అన్నమేనా లేక ఇంకేదైనానా అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

పనికిమాలిన బ్యాచ్‌తో ఇంకెంత కాలం అమరావతిపై విషప్రచారం సాగిస్తారు అని ప్రశ్నించారు. తలా తోక లేకుండా అర్థం లేని వ్యాఖ్యలతో మహిళల్ని కించపరిచే మీరు అసలు మనుషులేనా అని నిలదీశారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదా అని ఆక్షేపించారు. గత 5 ఏళ్లు ఎక్కడుండి పరిపాలన చేశారని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్ ఇళ్లు ఎక్కడుంది, ఎక్కడున్నారని గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమరావతి నిజంగా దేవతల రాజధాని: రాజధాని అమరావతి మహిళలను కించపరిచేలా మాట్లాడటం నీచాతి నీచమని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. అమరావతి రాజధానిపై జగన్, అతని పేటీఎం బ్యాచ్ ఇంకా విషం కక్కడం దుర్మార్గమని మండిపడ్డారు. వైఎస్ భారతి నిర్వహించే ఛానల్‌లో మహిళలను కించపరచడం వారి చిల్లర బుద్ధికి నిదర్శనమని దుయ్యబట్టారు. అమరావతి నిజంగా దేవతల రాజధాని అని అనగాని స్పష్టంచేశారు. అమరావతి మహిళల ఉసురు కారణంగానే 11 సీట్లకు పడిపోయారన్నారు. అమరావతి మహిళలను ఇంకా అవమానిస్తే ఆ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఐదు కోట్ల మంది ఆంధ్రుల రాజధాని అమరావతి అని, మన రాజధాని మన అమరావతి శాశ్వతమని తేల్చిచెప్పారు.

పెయిడ్ ఆర్టిస్టులతో అవమానించడం దుర్మార్గం: రాష్ట్ర ప్రజలు సాక్షి మీడియా పట్ల తీవ్రంగా ఆలోచించాలని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకోకుండా ఇష్టానుసారం ప్రవర్తిస్తే, తగిన మూల్యం చెల్లించుకోక తప్పద్దని హెచ్చరించారు. ఇప్పటికీ ఆ మీడియా ఆలోచనలో మార్పు రానందున ప్రజలు తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. బుద్ధి లేని చెత్త సాక్షి మీడియా పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా రాజధాని అమరావతి మహిళల్ని అవమానించడం దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. గత ఎన్నికల్లో మహిళలు చావు దెబ్బ కొట్టినా ఇంకా బుద్ధి రాలేదా అని యరపతినేని ప్రశ్నించారు. సాక్షి ఛానల్‌ను నడిపేది ఓ మహిళ అనే విషయం మరిచారా అని నిలదీశారు. అవినీతి సొమ్ముతో పుట్టిన సాక్షి మీడియా ఎన్నికలు ముందు కూడా అమరావతి మహిళలపై విష ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాళ్లకి వారింట్లో మహిళలు కూడా అన్నం నీరు ఇవ్వకుండా చెప్పులతో కొట్టాలని పిలుపునిచ్చారు.

## కాగ్ లెక్కలతో రాష్ట్ర ఆర్థిక దుస్థితి బట్టబయలైంది

మొదటిపేజీ తరువాయి

కాగ్ గణాంకాలు బహిర్గతమైన వెంటనే, ప్రభుత్వం మరోసారి మే నెలలో కూడా జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో ఉన్నాయని పేర్కొంటూ ఒక కుట్రపూరితమైన ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో, 2025 ఏప్రిల్ లో కేంద్ర ప్రభుత్వం ఐజీఎస్టీ నుంచి ముం దస్తు కేటాయింపుల సర్దుబాటు కింద రూ. 796 కోట్లు మినహాయించుకుందని, అందుకే జీఎ స్టీ ఆదా యాలు తగ్గాయని పేర్కొంది.వాస్తవానికి, ఐజీఎస్టీ ముందస్తు కేటాయింపు అనేది ప్రభు త్వ ఖాతాల్లోని మేజర్ హెడ్ 0006 కింద మైనర్ హెడ్ 110 పరిధిలోకి వస్తుంది. ఇది ఒక సాధారణ ప్రక్రియ. అన్ని సర్దుబాట్లను లెక్కించిన తర్వాతే నికర జీఎస్టీ ఆదాయాలు నిర్ధారి స్తారు. గత సంవత్సరాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగింది. మే 1వ తేదీ ప్రకటనలో 2025 ఏప్రిల్ నికర జీఎస్టీ వసూళ్లు రూ. 3,354 కోట్లు అని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రూ. 796 కోట్లు సర్దుబాటు అయ్యాయని చెప్పడం, కాగ్ ద్వారా జీఎస్టీ ఆదాయాల గురించిన నిజం బయటపడిన తర్వాత దాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని స్పష్టంగా అర్థమవుతోంది.

పన్ను, పన్నేతర ఆదాయాల్లోనూ భారీ క్షీణత

టీడీపీ ప్రభుత్వం చెబుతున్న దానికి పూర్తి విరుద్ధంగా, కాగ్ విడుదల చేసిన గణాంకాలు ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెలలోనే ఆర్థిక మందగమనం మరింత స్పష్టంగా కనిపిస్తోందని సూచిస్తున్నాయి. 2024 ఏప్రిల్ తో పోలిస్తే పన్ను ఆదాయాలు 12.21%, పన్నేతర ఆదాయాలు 22.01% మేర తగ్గుదల నమోదు చేశాయి. రాష్ట్ర సొంత ఆదాయాలను పరిగణనలోకి తీసుకుంటే, గత ఏడాదితో పోలిస్తే తగ్గుదల 12.76%గా ఉంది.ఈ గణాంకాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత నిరాశాజనకంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టి, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఈ లెక్కలు తేటతెల్లం చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించి, ఆర్థిక క్రమశిక్షణ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది... అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## రాష్ట్రంలో ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్ గ్యాంగ్ ఉంది

మొదటిపేజీ తరువాయి

ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజ్యహింస ఘటనలపై రాష్ట్రపతికి, జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

చట్టాల అతిక్రమణ సరికాదు: ఉత్తరప్రదేశ్‌లో పోలీస్ వ్యవస్థ ఒక ఆర్గనైజ్డ్ క్రై మ్ గ్యాంగ్‌గా మారిందని ఇటీవలే ఎన్‌హెచ్ఆర్‌సి ఆగ్రహం వ్యక్తం చేసింది.

అలహాబాద్ హైకోర్ట్ యాభై ఏళ్ళ కిందట చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ ఎన్‌హెచ్ఆర్‌సీ ఈ కామెంట్ చేసింది. 'చట్టాల ప్రకారం పని చేయాల్సిన వ్యవస్థ రాజకీయ నేతల అవసరాల కోసం, వారు చెప్పినట్లు చేసేందుకు గానూ చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటుందంటే, ఒక క్రిమినల్ గ్యాంగ్‌కు యూనిఫారం వేసినట్లుగా ఉంటుంది' అని ఆనాడు అలహాబాద్ కోర్ట్ వ్యాఖ్యానించింది. అదే పరిస్థితి ఇప్పుడు యూపీలో కనిపిస్తోందని ఎన్‌హెచ్ఆర్‌సీ ఆగ్రహం వ్యక్తం చేసింది.

కాగా, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే యూపీ కంటే రెండు వందల శాతం ఎక్కువగా కనిపిస్తోంది. రోజురోజుకూ రాష్ట్రంలో పరిస్థితులు మరింత దిగజారిపోతున్నాయి.

పోలీసు పంచాయితీ: గుంటూరుకు చెందిన వ్యాపారి లక్ష్మీనారాయణ అనే వైయస్సార్‌సీపీ కార్యకర్తను డీఎస్పీ స్థాయి పోలీస్ అధికారి పంచాయతీ పేరుతో పిలిచి ఆయన ఆత్మగౌరవం దెబ్బతినేలా వేధించారు. దీనితో మనస్థాపం చెందిన లక్ష్మీనారాయణ ప్రాణత్యాగానికే సిద్ధపడి, ఇప్పుడు ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య ఉన్నారు. లక్ష్మీ నారాయణను.. నీవు, ఫలానా కులం వాడివి కాదా? ఈ పార్టీతో ఎలా ఉన్నావంటూ.. సాక్షాత్తూ డీఎస్పీ నిందిస్తూ పంచాయతీ చేయడం చూస్తుంటే ఈ రాష్ట్రం ఎటుపోతోందనే అనుమానం కలుగుతోంది.

గతంలో ఎమర్జెన్సీ సమయం, తీవ్రవాదాన్ని అరికట్టే సందర్భాల్లో పోలీసులకు అసాధారణ పవర్స్ ఇచ్చినప్పుడు వారే సొంతంగా పంచాయతీలు చేయడం, జడ్జిమెంట్ చేయడం చూశాం. తరువాత కాలంలో పోలీసులు ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలను కాపాడే వ్యవస్థగా ఉండేలా అందరూ ప్రోత్సహించారు. వైయస్ జగన్ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ను తీసుకువచ్చి, ప్రజలను కాపాడే వ్యవస్థగా మార్చారు. దాన్ని ఇప్పుడు చంద్రబాబు నాశనం చేస్తున్నారు.

అప్రకటిత ఎమర్జెన్సీ:రాష్ట్రంలో ఒక అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్నారు. పోలీసులకు చట్టాన్ని కాపాడేందుకు ఇచ్చిన ఒక శక్తివంతమైన ఆయుధాన్ని వారు తమ చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా దానిని వినియోగిస్తే ఎటువంటి అరాచకం జరుగుతుందో ఊహించవచ్చు. దీనిని కనీసం ప్రశ్నించే వారు కూడా ఉండరు. ఇది సమాజంలో దారుణమైన పరిస్థితులకు కారణమవుతోంది.

రాష్ట్రంలో ఒక బలమైన రాజకీయపార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలపైనే పోలీసులు ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతుంటే, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ? శాతవాహన కాలేజీ నిర్వాహకులపై టీడీపీకి చెందిన ఒక ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో కిడ్నాప్ చేశారు. తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై లాఠీలతో చావబాదారు. పల్నాడులో హరికృష్ణ అనే యువకుడిని పోలీస్ క్వార్టర్‌లో చిత్రహింసలకు గురి చేశారు.

అలాగే సోషల్ మీడియా యాక్టివిస్ట్ సుధారాణి అనే మహిళను రోజుల తరబడి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ కనీసం అరెస్ట్ కూడా చూపకుండా దారుణంగా వ్యవహరించారు. కృష్ణవేణి అనే సోషల్ మీడియా యాక్టివిస్ట్ విషయంలోనూ ఇలాగే చేశారు. ఇటువంటివి చూస్తే ఎవరైనా ఖాకీ యూనిఫారం చూస్తేనే భయపడుతున్నారు. చట్టాల ప్రకారం పని చేసే పోలీస్ అధికారులను వీఆర్‌లో పెట్టి వేధిస్తున్నారు.

రాష్ట్రంలో వ్యవస్థలు గాడి తప్పాయి. చట్టాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై ఎటువంటి చర్యలు లేవు. పైగా అటువంటి వారికి హోం మంత్రి స్థాయిలో ఉన్నవారే మద్దతుగా మాట్లాడుతున్నారు.

వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు ఎప్పుడూ ఎవరినీ క్షమించలేదు. కానీ ఇప్పుడు అధికారపక్షమే వారికి అదనపు అధికారాలు ఇచ్చి దౌర్జన్యాలను ప్రోత్సహిస్తోందని సజ్జల రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు

ప్రజాభూమి


## జీవీఎంసీ 32వ వార్డు సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో తన గళం ప్రతిధ్వనింపజేసిన డాక్టర్ కందుల నాగరాజు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



జీవీఎంసీ 32వ వార్డు సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో తన గళం ప్రతిధ్వనింపజేసిన డాక్టర్ కందుల నాగరాజు , "సమస్యలను సమగ్రవంతంగా పరిష్కరించాలన్నది ప్రజల ఆకాంక్ష, అది నా పోరాటం" అని స్పష్టం చేశారు.చలువ తోట కళ్యాణమండపం నిర్మాణం – ప్రజల సౌలభ్యం కోసం నిద్ర లేని పోరాటం పిల్లల కోసం పార్క్ యువత కోసం జిమ్ – తరం తరం ఆశలకు బలమైన పునాదికొలాప్స్ అయిన డ్రైనేజ్ సమస్యలు – ఆరోగ్యకరమైన జీవనానికి అడ్డంకులు తొలగించాలి(డ్రగ్స్), గంజాయి అమ్మకాలు – యువత భవిష్యత్తును కాపాడే కట్టుదిట్టమైన చర్యలువీధి గుళ్ళ స్లమ్ అభివృద్ధి – సమాజాన్ని చక్కదిద్దే సంకల్పం"ప్రతి సమస్యకు పరిష్కారం మా బాధ్యత. 32వ వార్డు అభివృద్ధి కోసం ప్రతి రోజూ నా శక్తిని వినియోగిస్తాను!" అంటూ, కార్పొరేటర్ డాక్టర్ నాగరాజు చెప్పారు. 32వ వార్డు సమస్యలకు సమాధానం ఇస్తూ, ప్రజల్లో విశ్వాసం నింపుతున్న డాక్టర్ నాగరాజు దీర్ఘకాలిక కృషికి ప్రశంసలు!ప్రజల కోసం ఎల్లప్పుడూ శ్రమించే నాయకుడిగా డాక్టర్ నాగరాజు నిలుస్తున్నారు!

## అమ్మ పేరుతో ఒక్క మొక్క కార్యక్రమంలో మొక్కులు నాటిన డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి





అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటే కార్యక్రమం గాజువాక నియోజకవర్గం గొడ్డువానిపాలెం గ్రామ స్కూల్ గ్రౌండ్ లో మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా విశాఖ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈ కార్యక్రమం ఇంచార్జి నాదెళ్ల జ్యోతి కేవీఆర్ కృష్ణంరాజు నాగేశ్వరరావు ములకలపల్లి ప్రకాష్ దాసు కృష్ణారెడ్డి మనోహర్ రామస్వామి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే జోన్ కు జిఎంను నియమించినందుకు ప్రధానిమోడీకి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే గణబాబు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ కేంద్రంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.విశాఖ అభివృద్ధికి కీలకమైన రైల్వే జోన్ కు నరేంద్ర మోడీ చేతులశంకుస్థాపన అతి తక్కువ కాలంలో రైల్వే జొన్నకు జీఎంను నియమించడం అభినందనయం.విశాఖ రైల్వే జోన్ తొలి జీఎం గా సందీప్ మధు ను కేంద్ర ప్రభుత్వం నియమించడం విశాఖ వాసులకు ఇది ఒక శుభ పరిణామం..గత వైసిపి ప్రభుత్వం రైల్వే జోనుకు కావలసిన స్థలాన్ని కూడా కేటాయించలేక పోయింది..రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైల్వే జోన్ కు ముడుసరిలోవ పార్క్ వద్ద స్థలాన్ని కేటాయించడం జరిగింది.149 కోట్ల రూపాయలతో ముడసరిలోవ దగ్గరలో 11 అంతస్తుల రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఎన్డీఏ కూటమి అధికారులకు వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుంది.రైల్వే జోన్ అనేది విశాఖ ప్రగతిలో ఒక ముఖ్య భూమిక పోషించునుంది.

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలంకి అశ్రునివాళి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శ్రీనివాస్ రావు తండ్రి,మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం శనివారం సీతంపేట వద్ద ఉన్న రాజేంద్ర నగర్ లో తన స్వగృహంలో స్వర్గస్తులైనారు. ఆయన శాసన సభ్యులు కాకముందే, అనేకమంది వలస కార్మికులకు, పేద ప్రజలకు తన భూములను ( పైడిమాంబ కాలనీ, సింహగిరి కాలనీలు)ఉదార సద్భావముతో దానం ఇచ్చి వారి ఆత్మీయతలను, ప్రేమా భిమానాలను పొంది, ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం 6 గంటలకు కొత్త గాజువాక ఎలిమెంటరీ స్కూల్ వద్ద ఉన్న తన స్వగృహం వద్ద నుండి అంత్యక్రియలు ప్రారంభం అగును.. కనుక గాజువాక పుర ప్రజలు పార్టీలకు అతీతంగా వారి ఆత్మ శాంతి చేకూరే విధంగా వారి అంతిమయాత్రలో పాల్గొనవలసినదిగా కోరుకుంటున్నాను.

## నియోజకవర్గ స్థాయిలో యోగాంధ్ర పోటీలు విజయవంతంగా నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లో యోగాంధ్ర పోటీలు నియోజకవర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించారని కమిషనర్ శ్రీ ధ్యానచంద్ర శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలు తెలిపారు . ఈ పోటీల ఫైనల్స్‌ను ఐ.వి. ప్యాలెస్ వేదికగా మూడు నియోజకవర్గాలైన సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ స్థాయిలలో నిర్వహించారని అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోటీలు వివిధ వయస్సు కేటగిరీల్లో జరిగాయని, విజేతలు తదుపరి మండల స్థాయిలో నుంచి జిల్లా మరియు రాష్ట్ర స్థాయికి వరుకు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన యువ యోగా సాధకులను గుర్తించి, వారి నైపుణ్యాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉన్నదని పేర్కొన్నారుఈ కార్యక్రమం లో జోనల్ కమిషనర్లు కే ప్రభుదాస్, కె షమ్మీ, రమ్య కీర్తన, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## " భక్తులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు"

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:



ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంకి సుదూర ప్రాంతాల నుండి భక్తి భావం తో వచ్చే భక్తులను అధిక రుసుములు కోసం డిమాండ్ చేసి ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ హెచ్చరించారు.కేశ ఖండన శాల సిబ్బంది పనితీరు పై ఇటీవల వచ్చిన పిర్యాదులు, వీడియో కాన్ఫరెన్స్ లో దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ప్రస్తావించిన సంఘటనలు పై ఈరోజు ఉదయం మహామండపంలో దేవస్థాన కేశఖండన శాలలో భక్తుల తలనీలాలు తీసే నాయీ బ్రాహ్మణులను పిలిపించి మాట్లాడారు.భక్తులను ఇబ్బంది పెడితే విధులు నుండి తొలగిస్తామని, ఉద్యోగం లేని రోజున ఎలాంటి పరిస్థితి ఎదుర్కొంటామో సిబ్బంది పరిశీలన చేసుకోవాలని చెప్పారు.నిన్న భక్తుల నుండి రెండు వీడియో పిర్యాదులు అధిక రుసుము డిమాండ్ గురించి వచ్చాయని, దేవదాయ చట్టం ప్రకారం నిబంధనలు కఠినం గా ఉన్నాయని, భక్తులే ప్రధానంగా భావించి ఇబ్బంది పెట్టిన వారిపై చట్టప్రకారం కేస్ నమోదు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. సిబ్బంది పనితీరు వలన సంస్థ కి చెడ్డ పేరు వస్తే క్షమార్హం కాదని, సేవా దృక్పథం సిబ్బందికి ఉండాలని, లేనప్పుడు బయట వేరే పనులు చూసుకోవాలని, ఇక్కడే ఉండి ఆలయానికి చెడ్డ పేరు తెస్తే మంచిది కాదని శీనానాయక్ హితవు చెప్పారు.కేశఖండన శాల సిబ్బందికి ఏదైనా ఇబ్బంది, వేతనాల సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని కార్యనిర్వాహణాధికారి కోరారు.దేవస్థానం గురించి వచ్చిన పిర్యాదులపై సాంకేతిక సహాయంతో పిర్యాదు వాస్తవికతను అన్ని కోణాల్లో విచారణ చేసి, సిబ్బంది తప్పు ఉంటే చర్యలు తీసుకుంటానని,ఎవరిని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టే చర్యలు ఉండవని సిబ్బందికి భరోసా ఇచ్చారు.

## యోగాభ్యాసంతో మానసిక వికాసం- ప్రతిఒక్కరూ యోగాంధ్రను సద్వినియోగం చేసుకోవాలి

- యోగాసనాలను ఆచరిస్తూ ఆరోగ్య ఆంధ్రలో భాగస్వాములుకావాలి
- ఈ నెల 8న హరిత బెరం పార్కులో ప్రత్యేక యోగాసనాల కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:

భారతీయ వారసత్వ సంపద అయిన యోగాభ్యాసంతో మానసిక వికాసం సొంతమవుతుందని.. ప్రతిఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో పాల్గొని యోగాసనాల సాధనను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడివడిగా అడుగులేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటోందన్నారు. 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్ సరళ యోగాను రోజూ ఆచరిస్తూ జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండొచ్చని.. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. ఇందులో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లాలో ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 8వ తేదీ ఆదివారం కృష్ణానదీ తీరంలోని బెరం పార్కులో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. యోగా ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.



**ఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో 18వ రోజు కార్యక్రమం:** జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాసనాలను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక యోగా ట్రైనర్లతో పెద్దఎత్తున యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. విజయవాడలోని బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజు యోగాసనాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. యోగా ఔత్సాహికులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అర్బన్ పీహెచ్‌సీల వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డా. జె.సుమన్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలలో విశ్వసనీయత ఎంత ముఖ్యమో పాలనా వ్యవస్థ జవాబుదారీతనం కూడా అంతే అవసరం.

**కూటమి ప్రభుత్వం 1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని నివేదిక రూపంలో వెల్లడించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, శనివారం విజయవాడ లోని ఓ హోటల్లో మీడియా మిత్రులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య శాఖ లో చోటు చేసుకుంటున్న మార్పులు మరియు ప్రగతికి కారణమైనటువంటి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అధికారులకి, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే మరియు వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సర కాలం పాటు కూటమి ప్రభుత్వం ఎంతో జవాబుదారీతనంతో వ్యవహరించిందన్నారు. అందులో భాగంగానే వైద్య శాఖలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు గల సిబ్బంది సహకారంతో తులనాత్మక, గుణాత్మక, సకారాత్మక మార్పులు తీసుకురాగలిగామని , తద్వారా ప్రజలకి అందుతున్న నాణ్యమైన సేవలు మౌలిక సదుపాయాల కల్పన, డయాగ్నస్టిక్ పరికరాల పెంపు, సమయానికి డ్యూటీకి రావడం, పేషంట్ల పట్ల నిబద్ధతగా వ్యవహరించడం వంటి అంశాలే దీనికి ప్రమాణం అన్నారు.

అంతే కాకుండా 2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 30కి పైగా పథకాల్ని అమలు చేసిన తీరు, సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100 కోట్లను ప్రోత్సాహక బహుమతిగా విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిబద్ధత, పథకాల అమలులో అవలంబించిన విభిన్న వైఖరికి కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సహకమే నిదర్శనమన్నారు.

గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనల మేరకు దేశవ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కేవలం 3,000 మందిరాల్ని మాత్రమే నిర్మించిందని, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 3,318 భవనాల నిర్మాణాలకు కేంద్ర అనుమతి పొంది రూ.1,065 కోట్లతో నిర్మాణ పనులను చేపట్టారని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రజారోగ్యానికి మేలు చేసే క్రిటికల్ కేర్ బ్లాకులు గత ప్రభుత్వ హయాంలో 14 మాత్రమే మంజూరు కాగా, కూటమి ప్రభుత్వం అదనంగా మరో 10ని సాధించిందని మంత్రి తెలిపారు.

ఈ విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ బ్లాకులపై ఇప్పటి వరకు అయిన రూ.90 కోట్ల ఖర్చులో కూటమి ప్రభుత్వం గత ఒక ఏడాదిలోనే రూ. 62 కోట్లు ఖర్చు చేసి తన విశిష్టతను చాటుకుందని మంత్రి వివరించారు. రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, కూటమి ప్రభుత్వ ఒక ఏడాదిలోనే అటువంటి మరో 13 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. సర్వజనాసుపత్రుల్లో ఈ సామర్థ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలో 3,200లకు పైగా ఆధునిక పరీక్షా పరికరాల్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు.

రోగ నిర్ధారణ పరీక్షల్ని ప్రజల ఇంటి వద్దే చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రభావంతమైన చర్య చేపట్టిందని, ఇందులో భాగంగా 104 సంచార వైద్య వాహనాల ద్వారా ఇళ్ల వద్దనే 47 పరీక్షలు చేస్తారని, ఈ దిశగా పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయబోతున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. క్యాన్సర్ మరియు గుండె జబ్బుల నివారణకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యల్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. అదే రీతిన నవ సమాజ స్థాపనకు ప్రధాన కారకులయ్యే స్కూలు విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని ముందుగానే గుర్తించి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేప్పట్టిన స్క్రీనింగ్ కార్యక్రమాలు మంచి ఫలితాల్నిస్తున్నాయని మంత్రి వివరించారు.

గత ప్రభుత్వ పాలన వలన ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, వారి వైఖరి హామీలు గాంబీర్యం ...అమలులో డొల్లతనం అన్న రీతిగా సాగిందని, దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధుల దారి మళ్లింపు, రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకపోవడం వంటి చర్యలతో ప్రజారోగ్య రంగం పలు సమస్యలపాలైందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. రూ.8,400 కోట్ల ఖర్చుతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఒకే సారి నిర్మిస్తామంటూ డ్రామాలు చేసి, అధికారం నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేసిందని, అదే రీతిన రూ.12,000 కోట్ల ఖర్చుతో నాడు-నేడు కార్యక్రమంపై నానా హంగామా చేసి పదవి నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి వివరించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సూచనల మేరకు జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాల్లో 2 కోట్ల పైగా భాగస్వాములతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ ను సాధించే దిశగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు , రానున్న కాలంలో డిజిటల్ ఆరోగ్య సేవలు, కల్తీలేని ఆహార పదార్థాలు మరియు నాణ్యమైన మందుల్ని ప్రజలకు సరఫరా చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టం చేసే విషయంపై దృష్టి సారిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారుఈ సమావేశానికి వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమీషనర్ డాక్టర్ జి.వీరపాండియన్ మరియ ఇతర అధికారులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు

## ఏపీలో పెట్టుబడులకు 'కిటెక్స్ గార్మెంట్' ఆసక్తి

**త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ**

**ఏపీ పెట్టుబడులకు అనువైన ప్రాంతం**

**10 నెలల కాలంలోనే రూ.9.70 లక్షల కోట్ల పెట్టుబడుల రాక**

**కేరళలోని కంపెనీ ప్రధాన కార్యాలయం సందర్శన**

**సంస్థ నిర్వహణపై మంత్రి సవిత ప్రశంసలు**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



టెక్స్ టైల్స్ రంగంలో ప్రపంచ శ్రేణి దిగ్గజ కంపెనీ కిటెక్స్ గార్మెంట్స్ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ యాజమాన్యం భేటీ కానుందని వెల్లడించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సవిత శనివారం సందర్శించారు. అక్కడ తయారవుతున్న దుస్తులను పరిశీలించి, ఉద్యోగులతోనూ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిటెక్ గార్మెంట్స్ చైర్మన్ సాబు జాకబ్ తో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరవాత ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గంగా మారిందన్నారు. కేవలం పది నెలల కాలంలో రూ.9.70 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఏపీకి తరలొచ్చాయన్నారు. పీఎం నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలిస్తోందన్నారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్, నీటి సౌకర్యం సహా అన్ని మౌలిక వసతులు కల్పనకు తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా ఏపీలో చేనేత రంగం అభివృద్ధి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కేరళలలో పెట్టుబడుదారులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కిటెక్స్ యాజమాన్యంతో భేటీ అయినట్లు మంత్రి సవిత వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు సమీపంలో బెంగుళూరు విమానాశ్రయంతో పాటు కృష్ణపట్నం పోర్టు, రైల్వే కనెక్టవిటీ కూడా ఉందని, దీనివల్ల ఉత్పత్తుల ఎగుమతులు ఎంతో అవకాశముందన్నారు. కర్నూల్ లో పత్తి ఎక్కువగా ఉత్పత్తవుతోందని, కిటెక్స్ గార్మెంట్స్ కావాల్సిన రా మెటీరియల్ అక్కడి నుంచే సరఫరా చేయొచ్చునని మంత్రి సవిత వెల్లడించారు.

### కిటెక్స్ నిర్వహణ భేష్

కిటెక్స్ గార్మెంట్ నిర్వహణపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. లాభార్జనతో కాకుండా నైతిక విలువలతో వ్యాపార నిర్వహణ చేస్తోందన్నారు. 15 వేల మంది ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా గౌరవిస్తుండడంపై కిటెక్స్ యాజమాన్యాన్ని కొనియడారు. చేనేత రంగంలో కేరళలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న సంస్థగా నిలిచిందన్నారు. దుస్తుల తయారీలో ప్రపంచంలో రెండో అతిపెద్ద సంస్థగా కిటెక్స్ గుర్తింపు పొందిందన్నారు. ఇటీవలే తెలంగాణాలో కిటెక్స్ రూ.3,600 కోట్లు పెట్టుబడులు పెట్టిందని, ఆ రాష్ట్ర టెక్స్ టైల్స్ ఉత్పత్తిలో 15 శాతం వాటా ఈ సంస్థదేనని మంత్రి సవిత వెల్లడించారు.

### ఏపీలో కిటెక్స్ పెట్టుబడులపై హర్షం

ఏపీలోనూ కిటెక్స్ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేస్తూ, సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో సీఎం చంద్రబాబుతో భేటీకి ఏర్పాటు చేస్తామన్నారు. సీఎంతో భేటీలో తమ పెట్టుబడి ప్రణాళికలను కిటెక్స్ యాజమాన్యం వివరించనుందన్నారు. ప్రపంచ శ్రేణి సంస్థ కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టంచేశారు.

అంతకుముందు మంత్రి సవిత కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆమెతో పాటు ఆ సంస్థ ఎండీ సాబు జాకబ్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## త్యాగం, కరుణ, సహనానికి ప్రతీక బక్రీద్ ..
### ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు.



భీమవరం ప్రజా భూమి

త్యాగం, కరుణ, సహనానికి ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నియోజకవర్గం లో ముస్లిం సోదరులందరికీ ఎమ్మెల్యే అంజిబాబు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్ ఉల్ అజ్ పండుగ స్ఫూర్తిని, అత్యున్నత భక్తిని సూచిస్తుందని, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశాలని, శాంతి, ఐక్యతకు బక్రీద్ ప్రతీక అని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.

## మరొకరికి చూపునిచ్చేందుకు నేత్రదానం: టెక్నీషియన్ సుధారాణి





ప్రజాభూమి, కామవరపుకోట

మరొకరికి చూపులు ఇచ్చేటందుకు నేత్రదానం ఎంతో అవసరం ఉంటుందని ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ సుధారాణి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా నేత్రదానం చేయడానికి ముందుకు రావడం ఎంతో హర్షణీయమని ఏమన్నారు. సమాజంలో మార్గదర్శకంగా ఉన్న మానవతా మాజీ చైర్మన్ మధు ఎంతో మొబైల్ జేషన్ చేస్తున్నారని ఏమన్నారు. ఆదర్శంగా ఉండటమే కాకుండా తన తాతగారి నేత్రాలు ఇవ్వడం ఉండడం సమాజానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు. అన్ని దానాలు కన్నా అవయవ దానాలు ఎంతో పవిత్రమైనదని ఆమె అన్నారు. మండలంలోని బొరంపాలెం గ్రామానికి చెందిన వీరమల్ల సూర్యరావు శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. మరొకరికి చూపునిచ్చేందుకు సూర్యరావు నేత్రాలను దానం ఇచ్చేందుకు భార్య వీరమ్మ, కుమారులు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు ఒప్పుకున్నారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వారు సూర్యారావు నేత్రాలను సేకరించారు. మృతి చెందిన ప్రతి ఒక్కరు నేత్రాలను దానం చేయటానికి ముందుకు రావాలని కోరారు. ఒకరు నేత్రదానం చేయడం ద్వారా 16 సంవత్సరాల లోపు నలుగురు అందులకు చూపును ఇచ్చే అవకాశం ఉంటుందని ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యాలయం టెక్నీషియన్స్ సుధారాణి, హరికృష్ణ తెలిపారు.

## మంచినీటి పథకాలకు శంకుస్థాపన



ప్రజాభూమి, వేలేరుపాడు

వేలేరుపాడు మండలంలోని మేడేపల్లి, రామవరం పంచాయతీలలో అల్లూరి నగర్, ఇప్పల గుంపు,మల్లారం, చెరువుగొల్ల గూడెం, తెల్ల పల్లి, గ్రామాలలో త్రాగునీటి పథకాల ట్యాంకుల కొరకు ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారుల సమక్షంలో శనివారం నాడు సుమారు కోటి రూపాయల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీహరి, ఆర్డబ్ల్యుసి జగదీష్ కుమార్, పంచాయతిసెక్రటరీలు, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## " భక్తులను గౌరవిస్తే ప్రభుత్వానికి,ఆలయానికి మంచి పేరు "
### - సెక్యూరిటీ సిబ్బందితో ఆలయ కార్యనిర్వహణాధికారి



ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:

పవిత్ర ఇంద్రకీలాద్రి క్షేత్రంలో ప్రతి చోట భక్తులను గౌరవించి, ఆప్యాయత చూపిస్తే అటు ప్రభుత్వంకి ఇటు దేవస్థానంకి మంచి పేరు వస్తుందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ అన్నారు.

ఈరోజు ఉదయం మహామండపం 6 వ అంతస్తులో దేవస్థానం సెక్యూరిటీ సిబ్బందితో సమావేశం అయిన సందర్భంగా పలు సూచనలు చేశారు.దాదాపు నెల రోజులు నుండి అన్ని విషయాలు గమనిస్తున్నానని,సెక్యూరిటీ వారు యాంత్రికంగా ఉద్యోగం చేస్తున్నట్లు కన్పిస్తుందని అన్నారు.దుర్గా ఘాట్ లో విచ్చలవిడిగా షాంపు లు, సబ్బులు వాడి నది పవిత్రత దెబ్బ తీస్తుంటే కనీసం అక్కడ సెక్యూరిటీ, శానిటేషన్ వారు అడ్డు చెప్పడం లేదని, కొండ పైన సెల్ ఫోన్లు తో భక్తులు హల్ చల్ చేస్తున్నా ఏం చేయడం లేదని గమనించానన్నారు.క్రింద నుండి ఈవో వరకు అందరికి సమిష్టి బాధ్యత ఉందని, అన్ని స్థాయిల్లో దాదాపు 1000 మంది సిబ్బంది ఉన్న ఈ ఆలయంలో భక్తులతో ఎలా ప్రవర్తిస్తున్నామో ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఈవో వెల్లడించారు.

ఎన్నో బాధలు తో వచ్చే భక్తులుతో మర్యాదగా,గౌరవంగా మాట్లాడి దర్శనం, ప్రసాదం అందేలా చేస్తే వాళ్ళే గొప్పగా చెబుతారని, భక్తులు సంతోషంగా వెళ్లి ఆలయం బాగుంటే అందరం బాగుంటాం అనేది ఇక్కడ పెద్దగా ఎవరికి పట్టడం లేదని గమనించానని పేర్కొన్నారు.కొంతమంది సిబ్బంది వైఫల్యం వలన దేవస్థానం మొత్తానికి చెడ్డ పేరు వస్తే ప్రభుత్వం సహించే స్థితిలో లేదని, సిబ్బందికి పనిలో ఏవైనా అడ్డంకులు, బెదిరింపులు వస్తే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వేలాది మంది భక్తులు వచ్చే ఆలయంలో అందరికి అమ్మ దర్శనం అయ్యేలా చూడటం లో దర్శనం అయ్యేవారిని నెమ్మదిగా నడిపించడం, నచ్చజెప్పడం ప్రధానమని ఈవో శీనానాయక్ అన్నారు.

## దొంగ నోట్ల ముఠా ప్రధాన నిందితులను అరెష్టు చేసిన ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్ సిబ్బంది




ప్రజా భూమి ప్రతినిధి, ద్వారకాతిరుమల

ఏలూరు జిల్లా ఎస్పీ కే . ప్రతాప్ శివ కిషోర్ గారికి రాబడిన సమాచారం మేరకు ఆదేశాలు ప్రకారం, ఏలూరు డీస్పీ డి . శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు . జె . విల్సన్ ద్వారకాతిరుమల ఎస్సై సుదీర్ , వారి సిబ్బందితో కలసి ద్వారకాతిరుమలలోని డంపింగ్ యార్డు వద్ద కారులో వెళుతున్న దొంగ నోట్ల ముఠా ప్రదాన నిందితుడు కోడూరి రవితేజ తండ్రి మోహన్, తూర్ల లక్ష్మి పురం గ్రామం, ద్వారకాతిరుమల మండలం, ప్రస్తుతం జంగారెడ్డి గూడెం అను వ్యక్తిని అదుపులోకి తీసుకోవటం జరిగినది. ద్వారకాతిరుమల మండలం, తూర్ల లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోడూరి రవితేజ అనే వ్యక్తి ప్రస్తుతం జంగారెడ్డి గూడెం నందు నివాసం ఉంటూ, కొంత మందితో కలసి ముఠాగా ఏర్పడి దొంగ నోట్లను మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నట్లు, ఈ క్రమంలో కోడూరి రవితేజ ద్వారకాతిరుమలలో రోడ్డు ప్రక్కనే హొటల్ నడుపుకుంటూ జీవిస్తున్న కొల్లి సుబ్రహ్మణ్యం ఏ సుభాష్ అనే వ్యక్తిని ది.02.01.2025 వ తేదీ సాయంత్రం సమయములో ద్వారకాతిరుమల నందు 2,50,000/ ఒరిజినల్ డబ్బులు ఇస్తే 15,00,000/- నకిలీ డబ్బులు ఇస్తానని ప్రలోభపెట్టి తన ముఠాలోని షేక్ నాగూర్ మీరావలి, వీరంకి రాజేష్ అనే వ్యక్తుల ద్వారా నకిలీ నోట్లను పంపి సుభాష్ అనే వ్యక్తి వద్ద మారుస్తుండగా, ద్వారకాతిరుమల ఎస్ఐ తన సిబ్బందితో కలసి 1)షేక్ నాగూర్ మీరావలి, 2) వీరంకి రాజేష్, మరియు నకిలీ నోట్ల కోసం ఒరిజినల్ డబ్బులు తీసుకుని వెళ్ళిన ద్వారకా తిరుమలకు చెందిన 3) కొల్లి సుబ్రహ్మణ్యం ఏ సుభాష్ అను వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకోగా, ఆరోజు నుండి ఈ కేసులో ఏ 1 ముద్దాయి కోడూరి రవితేజను పరారీలో ఉండగా, ఈరోజు ఉదయం ఖచ్చితమైన సమాచారం మేరకు కోడూరి రవితేజను కేసు దర్యాప్తు అధికారి అయిన భీమడోలు సి ఐ యు . జె . విల్సన్ అరెష్టు చేసినారు. ముద్దాయి ఇటీవల జంగారెడ్డిగూడెం నందు ఒక దొంగతనం చేసినట్లు, సదరు కేసులో చోరీ సొత్తును కూడా సీఐ గారు సీజ్ చేసినట్లుగా చెప్పినారు. ముద్దాయి నుండి స్వాదీన పర్చుకున్న సొత్తు ఏపీ 05 దిల్ 3333 నెంబరు గల క్రెట కారు. 65,00,000/- నకిలీ (దొంగ) నోట్లు. (500 రూపాయల నోట్ల కట్టలు 130)జంగారెడ్డిగూడెం పీస్ క్రైమ్ నెంబర్ . 146/2025 %ఖ/ా 331 (4), 305(ఖ) దీచీూ% కేసులో లోని బంగారపు రూపులు-4, బంగారపు బేబి ఉంగరం -1, బంగారపు ముక్కు పుడకలు -2, నల్లపూసల గొలుసు-1, తో పాటుగా ఒక వెండి ఫోర్క్ (స్పూను). ఐ . ఫోను (ఎరుపు రంగు) స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ : ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తూరులోని ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లా ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కొత్తూరులోని ఈద్గాలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్దసంఖ్య లో ముస్లిం సోదరులు ఈద్గాలో జరిగిన ప్రత్యేక నమాజ్ లో పాల్గొని, అల్లాకు ప్రార్థనలు చేశారు. ఈద్గా ఖాజీ షేక్ హుస్సేన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అల్లా సందేశం ఇచ్చారు. అలాగే నమాజ్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రేమ, దయ, త్యాగం, సహనం, దానగుణం, సోదర భావం, శాంతి సామ రస్యాలను బక్రీద్ పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అందరూ కలసిమెలసి పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే ఈద్గాలో గోడ నిర్మాణం విషయాన్ని ముస్లిం సోదరులు తన దృష్టికి తీసుకొచ్చారని,, గోడ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, జావేద్ పాల్గొన్నారు.

## డ్రోన్స్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మేలైన వ్యవసాయ సాగు

**ఇప్పటికే 50 శాతం సబ్సిడీ తో 12 యూనిట్స్ గ్రౌండింగ్**
**మరో 12 ప్రజా ప్రతినిధులు సమక్షంలో గ్రౌండింగ్ కి సిద్ధం**
**- కలెక్టర్ పి ప్రశాంతి**





ప్రజాభూమి, రాజమహేంద్రవరం ,

వ్యవసాయ శాఖ వ్యవసాయ యాంత్రీకరణ రైతు కృషీ విజ్ఞాన యోజన 2024-25 కిసాన్ డ్రోన్లను 80% "సబ్సిడీపై కిసాన్ డ్రోన్లతో గ్రామ స్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకుల స్థాపన" కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు.

వ్యవసాయ యాంత్రీకరణ ఆర్.కే.వి.వై. 2024-25 పథకంలో 42 కిసాన్ డ్రోన్లను మంజూరు చేయగా నిబంధనలు మేరకు 38 డ్రోన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ ద్వారా ఎంప్యానెల్ చేయబడిన రెండు డ్రోన్ మోడళ్లకు సంబంధించిన వివరాలు డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.9,80,000/- , విహంగ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.9,81,000/- అమోదం ఇవ్వడం జరిగిందన్నారు.

డ్రోన్ యూనిట్స్ ఏర్పాటుకు 5 గురు సభ్యులు కలిగిన రైతు సీ హెచ్ సి లో సభ్యుల ఆమోదంతో ఒకరికి డ్రోన్ టెక్నాలజీ పైలట్ గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18 నుంచి 50 సం. ము మధ్య ఉండి కనీస ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఉండాలన్నారు. సిహెచ్సి సభ్యులు కిసాన్ డ్రోన్ గ్రూప్ పేరు మీద బ్యాంకు ఖాతా తెరవాలనీ, యూనిట్ ఖర్చులో 50% బ్యాంకు రుణంతో యూనిట్ను గ్రౌండ్ చేయడం తప్పనిసరి అన్నారు. గ్రూపులోని ఇద్దరు సభ్యులు కన్వీనర్, కో-కన్వీనర్ గా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాల్సి ఉంటుందన్నారు. కొనుగోలు, ఆర్డర్ , డ్రోన్ యూనిట్ మంజూరు, బ్యాంక్ రుణం తదుపరి ధృవపత్రాలతో డ్రోన్ తయారీదారుకు కొనుగోలు కోసం ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాల్సి ఉంటుందన్నారు.నూతన సాంకేతిక ఆవిష్కరణలు, పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతులకు డ్రోన్లను ఎంతో లాభసాటిగా ఉంటాయి. తక్కువ పెట్టుబడి, తక్కువ సమయంలో మేలైన వ్యవసాయ సాగు పద్ధతులకు అనుగుణంగా పంట సాగు చేసుకోనుటకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా రైతులకి మేలు చేసేందుకే 80 శాతం రాయితీతో ఈ డ్రోన్స్ ను అందించడం జరుగుతున్నది. వీటిని రైతులు అందిపుచ్చుకోవాల్సి ఉంటుందన్నారు.

డ్రోన్ ఖర్చులో 50% లబ్ధిదారుడు గ్రూపు వాటా చెల్లించాల్సి ఉంటుందని తెలియ చేశారు. డ్రోన్ ఖర్చులో మిగిలిన 50% బ్యాంకు రుణ మొత్తం నుండి నేరుగా డ్రోన్ తయారీదారుకు చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆమేరకు జిల్లా యంత్రాంగం తగిన సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతు సీ హెచ్ సి సభ్యులు వివరాలను ధృవీకరించిన తర్వాత గ్రామ వ్యవసాయ సహాయకులు సంబంధిత మండల వ్యవసాయ అధికారి అందుకున్న ధృవీకరణ చేసిన తదుపరి వ్యవసాయ సహాయ సంచాలకులు ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి దరఖాస్తును జిల్లా కలెక్టర్ వారి అమోదం నిమిత్తం సిఫార్సు చెయ్యడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

ఆమేరకు జిల్లాకు 42 డ్రోన్ యూనిట్స్ ఏర్పాటుకు మంజూరు చెయ్యగా, ప్రస్తుతం 38 డ్రోన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఇప్పటికే 12 డ్రోన్స్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. మరో 12 డ్రోన్స్ స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో పంపిణి కి సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. వాటిలో చాగల్లు మండలం-1, గోపాలపురం మండలం-1, నల్లజర్ల మండలం-3, రంగంపేట మండలం-1, ఉండ్రాజవరం మండలం-1, తాళ్లపూడి మండలం-1, గోకవరం మండలం-2, సీతా నగరం మండలం-1, దేవరపల్లి మండలం-1 ఉన్నాయి.



## సెంటర్ చెట్టుకు ప్రత్యేక పూజలు :అమ్మవారికి నివేదన

**శ్రీ కోర్రోజుల పెద్దమ్మ తల్లి జాతర ఏడో రోజుకు చేరుకుంది**





ప్రజా భూమి, జీలుగుమిల్లి

ములగంపల్లి గ్రాములు వేంచేసి ఉన్న శ్రీ కుర్రాజుల పెద్దమ్మ తల్లి జాతర కార్యక్రమం ఏడో రోజుకు చేరుకుంది. ఆలయ ప్రధాన పూజారి బేతి వెంకన్న చంద్ర చెట్టుకు అడవిలోకి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెట్టుని ట్రాక్టర్ పైన పెళ్ళికి తరలించారు. గ్రామ శివారులో వాహనానికి మేళతాళాలతో, బాజా భజంత్రీలతో, వివిధ టపాసులుతో పేలుస్తూ ఆహ్వానం పలికారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా సంద్ర చెట్టును తాగుతూ అమ్మవారి ఆలయం వద్దకు తోడుకొని వెళ్లారు. అమ్మవారి మిద్దె వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, నృత్యాలు నిర్వహించారు. ఆ చెట్టుకు వారు గది వద్ద ప్రత్యేక పూజలు అనంతరం, అగ్నికి ఆహుతి చేస్తారు. ఆదివారం రాత్రికి నిప్పుల గుండం తయారుచేసి, అమ్మవారిని తోడుకుని పూజారులు నిప్పుల గుండాన్ని దాటుతారు. వారితోపాటు గ్రామాల నుండి వచ్చిన మొక్కుబడులు తీర్చుకొనుటకు నిప్పుల గుండం ప్రవేశించి అమ్మవారిని కొలువుదీరుతారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులతోపాటు తెలంగాణ రాష్ట్రం నుండి కూడా పలువురు భక్తులు పాల్గొని మొక్కుబడి తీర్చుకుంటారు . 8 రోజులు



రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ నిర్వహిస్తూ, సజావుగా జరగటానికి తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాలలో అమ్మవారిని దర్శించుకోవడం, మొక్కుబడులు మొక్కుకున్న వారికి ఇంటి వద్ద అమ్మవారి నృత్యాలు నిర్వహింపచేస్తారు.

## అప్పు చెల్లించాలని ఇంటికి తాళాలు
### -ఆరుబయటే పిల్లలతో బాధితురాలు
### -పోలీసులకు ఫిర్యాదు చేసినా కానరాని ఫలితం-పట్టించుకోని స్థానిక ప్రజా ప్రతినిధులు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎవరైనా అప్పు చేసి చనిపోతే చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు అప్పు తీర్చాల్సిన బాధ్యత ఉంటుంది. అయితే అప్పు ఇచ్చిన వ్యక్తి వద్ద అందుకు సంబంధించిన ఆధారాలు తప్పనిసరిగా ఉండాల్సిందే. అవేమి లేకపోయినా అప్పు చేసినట్టు చెబుతున్న వ్యక్తి చనిపోయి ఐదు ఏళ్ళు దాటిన తర్వాత ప్రస్తుతం ఆ వ్యక్తి కుటుంబం అప్పు తీర్చాలని ఇంటికి తాళాలు వేసి ఆ కుటుంబ సభ్యులను వీధిన పడేసిన సంఘటన హిందూపురం రూరల్ గొల్లాపురంలో చోటుచేసుకుంది. ఎందుకు సంబంధించి బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోగా స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు కూడా ఈ సంఘటనపై నోరు మెదపకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు సంబంధించి బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గోల్లాపురం గ్రామానికి చెందిన హనుమప్ప, గంగమ్మలు దంపతులు కాగా హనుమప్ప గత ఐదేళ్ల క్రితం మృతి చెందాడు. అయితే మండల పరిధిలోని అప్పలకుంటకు చెందిన అంజక్క, ఆమె కుమారుడు సుధాకర్ తన భర్త హనుమప్ప వారి వద్ద రూ. 50 వేలు అప్పు చేసినట్లు, ఆ అప్పును వెంటనే తీర్చాలని తరచూ వచ్చి ఇబ్బందులకు గురి చేసే వారన్నారు. తనకు తెలిసి తన భర్త ఎలాంటి అప్పు చేయలేదని, ఒకవేళ అప్పు చేసి ఉంటే అందుకు సంబంధించి ఆధారాలు చూపించాలని, ఆయన చనిపోయి ఐదు ఏళ్ల తర్వాత ప్రస్తుతం అప్పు ఉన్నట్లు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించగా తమ కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేస్తూ నానా దుర్భాషలాడారని ఆరోపించారు. కూలి పనులు చేస్తూ తనకున్న ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నానని, అయితే ఇలా తరచూ వచ్చి అప్పు తీర్చాలని ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నిస్తే పరుష పదజాలంతో తనను నిందించారని పేర్కొంది. ఈ నెల 5వ తేదీన అంజక్క, ఆమె కుమారుడు సుధాకర్ తమ ఇంటి వద్దకు వచ్చి అప్పు తీర్చాలని నానా దుర్భాషలాడుతూ ఇంటి నుండి బయటకు గెంటి తాళాలు వేశారని వాపోయింది. ప్రస్తుతం కట్టుబట్టలతో ఇంటి వద్ద తన ముగ్గురు పిల్లలతో కాలం వెళ్లదీస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే విషయమై ఇప్పటికే హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు గంగమ్మ పేర్కొంది. కాగా గంగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు స్థానిక ప్రజాప్రతినిధులకు ఈ విషయం తెలిసిన ఏమాత్రం స్పందించకుండా సభ్య సమాజం తలదించుకునేలా సంబంధం లేని అంశంతో ఓ మహిళ ముగ్గురు పిల్లలతో నడిరోడ్డుపై కాలం వెళ్లదీస్తున్నా ఇటు పోలీసులు, అటు స్థానికులు, ప్రజాప్రతినిధులు స్పందించక పోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరు వర్గాలతో చర్చించి న్యాయం చేయాల్సిన పోలీసులు సైతం స్పందించకపోవడం పట్ల బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటు పోలీసులు ఇటు ప్రజా ప్రతినిధులు స్పందించి ఆ బాధ్యత కుటుంబానికి న్యాయం చేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## సర్పంచ్ నాగిరెడ్డిని అభినందించిన జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల





ప్రజాభూమి,కాజులూరు.

డా: బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఇటీవల బీజేపీలో చేరిన ఆసన్ బాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును సభకు పరిచయం చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు శనివారం ఆయన అధ్యక్షతన వికసిత భారతదేశపు అమృతకాలం సేవ,సుపరిపాలన, పేదల సంక్షేమానికి "11 సంవత్సరములు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్రములు సుపరిపాలన గురించి ప్రసంగించారు.ఈ కార్యమానికి రామచంద్రపురం నియోజక వర్గ బిజెపి నాయకులతో కలిసి బిజెపిలో ఇటీవల క్రొత్తగా చేరిన రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పాల్గొన్నారు.బిజెపిలో చేరిన 38 రోజులలోనే అనేక కార్యక్రమాలు చేపట్టిన సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ సభకు పరిచయం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు.రామచంద్రపురం మండల బీజేపీ అధ్యక్షులు ఆకేటి కృష్ణ, రామచంద్రపురం రూరల్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఇందనపు సత్యనారాయణ, గంగవరం మండల బీజేపీ అధ్యక్షులు కె.చందు,బీజేపీ నాయకులు సలాది వీరబాబు, అవసరాల నారాయణ మూర్తి,దునే శ్రీను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తదితరులు కోడూరి లక్ష్మీనారాయణని ఈసందర్భంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో మోడరన్ సంచలన విజయభేరి




ప్రజాభూమి ,రామచంద్రపురం.

శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాలలో రామచంద్రపురం మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫలితాలతో రికార్డు స్థాయి ఫలితాలు సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎంపీసీ గ్రూపు నందు 470 మార్కులకు గాను పి. వి. వి. ఎస్. ఎస్. ఎస్. సంజన 466, జి. పూజిత -465,సి. హెచ్. భవ్య శ్రీ -465,ఎ. మనోజ్ -465,ఎం. మౌనిక -465,ఎ. తరుణ్ -465,కె. జిష్ణు -464,బి. సంధ్య -464,టి. రమ్యశ్రీ -464,ఎన్. తనూజ -464,బి. సాయి శ్రీకర్ -464,ఆకుల సాయి సుజి -463,కె. హారిక -463,డి. జయ చంద్రిక -463,జి. ఫణి శ్రీ -463,బి. శశిరేఖ -463,డి. భావన-463,ఎన్. కౌశిక్ -462,పి. ఝాన్సీ -461,జె. ముకుంద ప్రియ-461,ఆర్. సత్యశ్రీ -461,వి. నిహాల్ -461,జి. గౌతమి -461,సి. హెచ్. శ్రీరామ్ -460,ఎం. శ్రీ వైష్ణవి -460 మార్కులతో 25 మంది 460 పైబడి మార్కులు సాధించినట్లు తెలిపారు.అదే విధంగా బైపీసీ నందు 440మార్కులకు గాను కే గీత శ్రీ 434, ఎ. ప్రసన్న 433, ఆశీరా రావు 432,పి. వైష్ణవి-430 మార్కులు సాధించినట్లు తెలిపారు.సీఈసీ గ్రూపులో 500 మార్కులకు గాను ఎం కామేశ్వరి 488, టి. భువనేశ్వరి 485, మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ అభినందించారు.

## ఆటో డ్రైవర్లకు డీఎస్పీ చే యూనిఫామ్లు అందజేత

ప్రజాభూమి,సామర్లకోట,:

ఆటో యూనియన్ల డ్రైవర్లందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం, యూనిఫాం ధరించడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండటం, తమ నోటీసులో ఏవైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు ఉంటే సంబంధిత పోలీసు స్టేషన్లకు తెలియజేయాలని పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, సీఐ కృష్ణ భగవాన్, క్రైమ్ సీఐ అంకబాబులు అన్నారు. సామర్లకోట ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం శనివారం సాయంత్రం రైల్వే స్టేషన్ ఆవరణలో చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల అంతా ట్రాఫిక్ నిబంధనలో కచ్చితంగా పాటించాలి అన్నారు. ప్రయాణికుల సామాగ్రి పట్ల నిబద్ధత కలిగి ఉండి, ప్రమాదాలకు వివాదాలకు తావు లేకుండా జీవనోపాధిని సాగించాలన్నారు. అలాగే రద్దీగా ఉన్న సెంటర్లలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పూర్తి సహకారం అందించాలన్నారు. ఇంకా పొలంసాలపై ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీసులు పలు సూచనలు చేశారు. అనంతరం పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, కాకినాడ, వేట్లపాలెం, ద్వారపూడి, ఉండూరు స్టాండలకు చెందిన సుమారు 100 మంది ఆటో డ్రైవర్లకు యూనిఫాం దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘు రెసిడెన్సీ అధినేత రఘు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సన్యాసిరావు, శ్రీను, ఈశ్వరరావు,సత్యనారాయణ, శ్రీను, పాండురంగ, శ్రీను, సరోజినీ, ఆయా ఆటో స్టాండ్ ల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## శ్రీ ఉమా సోమేశ్వర స్వామి వార్షిక దివ్య కళ్యాణం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

**కాకినాడ** జిల్లా పిఠాపురం పట్టణంలోని అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సోమేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు ఆరో తేదీ శుక్రవారం నుండి 12వ తేదీ గురువారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆరవ తేదీ శుక్రవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శాస్త్రీయంగా స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు సురవరం కృష్ణార్జునరావ్ పుణ్య దంపతులు సమర్పించి తరించారు ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు పుర ప్రముఖులు స్వామి అమ్మ వాళ్ళ భక్తజనులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి నున్న శ్రీరాములు మాట్లాడుతూ స్వామివారి కళ్యాణ



మహోత్సవాల్లో భాగంగా 12వ తేదీ గురువారం రోజున అత్యంత వైభవంగా స్వామివారి శ్రీ పుష్ప యాగం జరిపి ఆ రోజున దంపత్ తాంబూలాలు భక్తులకు అందజేయను ఉన్నామని కావున ఈ కార్యక్రమానికి విశేషంగా భక్తుల ధరలు వచ్చి దంపతీతం కూడా స్వీకరించి స్వామి అమ్మవార్ల దివ్య కరుణాకటాక్ష వీక్షణాలకు పాత్రులు కాగలరని కోరారు..





## ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

- వైఫల్యాలపై దృష్టి మళ్ళించేందుకు 'ఈనాడు'లో భజన కథనాలు
- గతంలోనూ ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర చంద్రబాబుకు లేదు
- ఏడాది పాలనలో అన్ని వర్గాలను దగా చేసిన చంద్రబాబు
- దోచుకోవడం తప్ప ఏడాది కాలంలో చేసింది ఏమీ లేదు
- పథకాలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి
- వైయస్ జగన్ పాలనలోనే రాష్ట్రంలో ప్రగతి

: మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాకుళం:

అధికారం కోసం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఏడాది పాలనలో తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు ఎల్లో మీడియా 'ఈనాడు'లో ఒక భజన కథనాన్ని రాయించుకున్నారని మండిపడ్డారు. చంద్రబాబును జాకీలు పెట్టి పైకి లేపే ప్రయత్నంలో భాగంగా ఏడాదిలో చంద్రబాబు ప్రజలకు ఎంతో చేశారని, మిగిలింది ఎప్పుడంటూ ఈనాడు రాసిన కథనం చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. గత చరిత్ర చూసినా ఎన్నడూ చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ఏ హామీలను పూర్తిగా అమలు చేసిన దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమంటున్నారంటే...

చంద్రబాబు సీఎంగా ఏడాది పాలనలో బ్రహ్మాండంగా సంక్షేమ పథకాలను ఇచ్చారు, ఇంకా కొంత పెండింగ్‌లో ఉంది, వాటిని కూడా ఇచ్చేయండీ అంటూ ఈనాడు పత్రిక చంద్రబాబు పాలనను కీర్తిస్తూ ఒక కథనాన్ని ప్రచురించింది. చంద్రబాబు 1999, 2014, 2024లో మేనిఫేస్టోలను పార్టీ పరంగా విడుదల చేశారు. ఈ మూడు సందర్భాల్లోనూ ఆయన అధికారంలోకి వచ్చారు. కానీ ఎప్పుడూ తాను మేనిఫేస్టోలో ప్రకటించిన హామీలను పూర్తిగా అమలు చేసిన దాఖలాలే లేవు. ప్రతిసారీ ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతిసారీ రాష్ట్రం తిరోగమనంలోనే ఉంది.

- పెన్షన్ల పథకం అమలులోనూ మోసం

కూటమి పాలనలో ప్రధానంగా ఇచ్చిన సూపర్ సిక్స్, అలాగే 143 హామీలను ఏ మేరకు అమలు చేశారో చెప్పాలి. పెన్షన్ల గురించి చెబుతున్న చంద్రబాబు బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు యాభై ఏళ్ళకే పెన్షన్లు ఇస్తామని చెప్పలేదా? ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలి. అలా ఇచ్చినట్లయితే అదనంగా 20 లక్షల మంది కొత్త పెన్షనర్లు పెరగాలి. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న 66 లక్షల పెన్షన్లకు అదనంగా మరో 20 లక్షలు కలిస్తే, మొత్తం 86 లక్షల పెన్షన్లను ప్రతినెలా ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలా జరుగుతోందా? పైగా వైయస్ జగన్ ప్రభుత్వం దిగిపోయే నాటి ఉన్న పెన్షన్ల నుంచి ఏకంగా నాలుగు లక్షల పెన్షన్లకు కోత పెట్టారు. ఈ తొలగించిన పెన్షన్ల



మొత్తాన్ని మిగిలిన పెన్షన్లకు కలిపి, వెయ్యి రూపాయల చొప్పున పెంచానని అబద్దాలు చెప్పుకుంటున్నారు. అలాగే ఇప్పుడు ఇస్తున్న పెన్షన్లను కూడా భారీగా తగ్గించేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. దివ్యాంగ పెన్షన్లు, మెడికల్ పెన్షన్లను తీసేసేందుకు కుట్ర చేస్తున్నారు. ఇళ్ళ వద్దే పెన్షన్లు అని చెబుతున్నా కూడా వాస్తవానికి వారిని టీడీపీ నేతల ఇళ్ళకు పిలిపించుకుని, వారి ఆత్మగౌరవం దెబ్బతీసేలా పంపిణీ చేస్తున్నారు.

- అధ్వాన్నంగా శాంతిభద్రతలు

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. దాడులు, హత్యలు, మహిళలపై లైంగిక దాడులు, కక్షసాధింపులు కనిపిస్తున్నాయి. రాజ్యాంగబద్దమైన పాలన జరగడం లేదు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. ఏదైనా ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నిస్తే చాలు వెంటనే దానిపై డైవర్షన్ పాలిటిక్స్ ప్రారంభిస్తున్నారు. ఏదో ఒక అంశాన్ని తెరమీదికి తెచ్చి, బురదచల్లుతున్నారు. రాష్ట్రంలో ఇలా పెట్టుబడిదారుపై దాడులు, బెదిరింపులు ఎప్పుడూ చూడలేదు. కానీ కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలపై మామూళ్ళ కోసం దాడులు, వేధింపులతో ఒక భయోత్పాతంను సృష్టించారు. శ్రీకాకుళం జిల్లాలో బ్రూవరీస్ కంపెనీని వేధించారు. అలాగే రాయలసీమలో సిమెంట్ కంపెనీలపై, పోర్ట్‌ల్లో రవాణా వాహనాల నుంచి మామూళ్ళ కోసం దౌర్జన్యాలకు పాల్పడ్డారు. వైయస్ జగన్ గారి ప్రభుత్వంలో ఎంఓయులు చేసుకున్న పెట్టుబడిదారులే ఇప్పుడు రాష్ట్రంలో పరిశ్రమలను ప్రారంభిస్తున్నారు. కూటమి హయాంలో ఒక్క పరిశ్రమ కూడా కొత్తగా వచ్చిన దాఖలాలు లేవు. దావోస్‌కు వెళ్ళి వట్టి చేతులతో తిరిగి వచ్చారు.

- పథకాల అమలుపై స్పష్ట ఏదీ?

రాష్ట్రంలో 1.60 కోట్ల దీపం కనెక్షన్‌లకు ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇవ్వాలంటే రూ.4వేల కోట్లు కావాల్సి ఉంటే కేవలం రూ.869 కోట్లు కేటాయించారు. ఇవి వాస్తవం కాదా? ప్రజలను మోసం చేయడం కాదా? ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయల చొప్పున ఇస్తామని ప్రకటించారు. 1.80 కోట్ల మంది అర్హులైన మహిళలు ఈ పథకం కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు దీనిని అమలు చేస్తారు? ఏడాదికి సుమారు రూ.32,400 కోట్లు అవసరం. ఉచిత బస్సు అన్నారు, దాని అమలు ఊసే లేదు. యువగళం అంటూ నిరుద్యోగులకు భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. ఎంతమంది నిరుద్యోగులకు దీనిని ఇచ్చారు? రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా? ఇవ్వన్నీ ప్రజలను వెన్నుపోటు పొడవటం కాదా? అమ్మ ఒడి కింద గత ఏడాది పూర్తిగా దాదాపు 80 లక్షలకు పైగా విద్యార్థులను, వారి తల్లులను దగా చేశారు. ఈ ఏడాది ఇస్తారో, ఎగ్గొడతారో తెలియదు. రైతులకు ఇస్తామన్న రైతుభరోసా ఏమయ్యింది? కేంద్రం ఇచ్చే దానితో కలిపి ఇచ్చే రైతుభరోసాపై గతంలో చంద్రబాబు పలుసార్లు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే దానితో కలిపే ఇస్తామని సిగ్గు లేకుండా ఎలా చెబుతున్నారు? కనీసం అలా అయినా ఇస్తారా అని రైతులు ఎదురుచూస్తున్నారు. అవి కూడా ఎప్పుడు ఇస్తారో తెలియదు.

- రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన వైయస్ జగన్

గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థను సర్వ నాశనం చేశారు. వైయస్ జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడి స్టేట్‌మెంట్‌ను ఈనాడులో ప్రచురించారు. ఇప్పటికే రాష్ట్రం అప్పులపాలైంది, చేయగలిగినంత అప్పులు చేసేశాము, కొత్తగా ఏర్పడిన వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం జూన్ 1న జీతాలు ఎల్లా చెల్లిస్తుందని ఆయన మాట్లాడిన దానిని ఈనాడు ప్రముఖంగా ప్రచురించింది. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసినా కూడా సీఎం వైయస్ జగన్ దానిని గాడిలో పెట్టారు. జీతాలు, పెన్షన్లను సకాలంలో చెల్లించారు. తొలి ఏడాదిలోనే వైయస్ఆర్ వాహనమిత్ర, రైతుభరోసా, పెన్షన్ల పెంపు, సున్నావడ్డీ, లా నేస్తం, నేతన్ననేస్తం, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, కంటివెలుగు, విదేశీ విద్యాదీవెన, చేదోడు, వసతి దీవెన, విద్యాదీవెన, కాపునేస్తం, మత్స్యకార భరోసా పథకాలను 3,54,77,428 మంది లబ్దిదారులకు రూ.36,361 కోట్లు ఖర్చు చేస్తూ ఈ పథకాలను అమలు చేశాం. దీనిలో 1.76 మంది బీసీలు, 62 లక్షల మంది ఎస్సీలు, 18.5 లక్షల మంది ఎస్టీలు, మరో 18.5 లక్షల మంది మైనార్టీలు, ఇతరులు 76 లక్షల మంది ఉన్నారు. వైయస్ జగన్ గారి పాలనలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో వరుసగా మూడుసార్లు మొదటి స్థానంలో రాష్ట్రం నిలబడింది. అలాగే 2023-24 లో రాష్ట్రానికి రూ.46 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దేశంలో వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో ఇది 22 శాతం. పారిశ్రామిక, వ్యవసాయ గ్రోత్‌లో ప్రగతి సాధించాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కూటమి పాలనలో జీడీపీ గ్రోత్ 22 శాతం తగ్గిపోయిందంటే వారి పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2024-25కి సంబంధించి కూటమి ఏడాది పాలనలో స్టేట్ జీఎస్టీ రెవెన్యూ రూ.2652 కోట్లు అయితే, 2023-24 వైయస్ఆర్‌సీపీ ఏడాది పాలనలో వచ్చిన రాష్ట్ర జీఎస్టీ రెవెన్యూ రూ.3499 వచ్చింది. అంటే సుమారు 24 శాతం ఆదాయం తగ్గిపోయింది. వైయస్ జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని చంద్రబాబు ప్రతిసారీ చెబుతూ ఉంటారు. 3.3 లక్షల కోట్లు వైయస్ జగన్ ప్రభుత్వంలో చేసిన అప్పులు అని అసెంబ్లీలోనే చంద్రబాబు అంగీకరించారు. కానీ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన అప్పులు రూ.1.50 లక్షల కోట్లు. ఏపీ చరిత్రలోనే అత్యధిక అప్పులు చేసిన ఘనత చంద్రబాబుదే. రాష్ట్రంలో కొత్త పోర్ట్‌లను, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువచ్చిందే వైయస్ జగనే అని అన్నారు.

## సామర్లకోట లో ఆనందోత్సవాలతో బక్రీద్ పండుగ

ప్రజాభూమి, సామర్లకోట



త్యాగానికి ప్రతీకగా చెప్పుకునే పవిత్ర బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు సామర్లకోటలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మసీదులు భక్తులతో నిండిపోతూ ప్రత్యేక ప్రార్థనలతో పండుగ వాతావరణం నెలకొంది.సామర్లకోట పట్టణంలోని కోటపేట, పెన్షన్ లైన్ ప్రాంతాల్లో ఉన్న నాలుగు మసీదుల లో ప్రత్యేక నమాజ్ కార్యక్రమాలు చేపట్టారు .కుటుంబసమేతంగా ముస్లిం ప్రజలు మసీదులకు హాజరై ప్రార్థనలు నిర్వహించారు.ఖురాన్‌లో పేర్కొన్న ప్రకారం ప్రవక్త తన కుమారునిని దేవునికి బలిగా అర్పించేందుకు సిద్ధపడిన త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రార్థనల అనంతరం పేదలకు దానం చేస్తూ సాంప్రదాయాన్ని కొనసాగించారు.ఈ వేడుకల్లో మసీదు నాయకులు తాహిర్, ఎండి రిజ్వాన్, అబీబుల్లా, సఫియుల్లా, సైఫుల్లా, అజ్జు, మామ, బాషీ, నయీమ్, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు. సమస్త మసీదులకు చెందిన ముస్లిం ప్రజలు కూడా పండుగలో పాల్గొని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సీనియర్ వైకాపా నేతకు నివాళులర్పించిన లేపాక్షి ఎంపీపీ, జడ్పిటిసి

ప్రజాభూమి, లేపాక్షి



పెనుకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త చల్లాపల్లి బాబు రెడ్డి శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. గత సోమవారం గుండెపోటు రావడంతో బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుది శ్వాస వదిలారు. అతని భౌతిక కాయాన్ని చల్లాపల్లి గ్రామానికి శనివారం తీసుకువచ్చారు. లేపాక్షి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వెంకటరత్నమ్మ, మాజీ మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి లతోపాటు లేపాక్షి మండలానికి చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాబు రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గ వైకాపా రాజకీయాల్లో బాబు రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. బాబు రెడ్డి మృతి వైకాపాకు తీరనిలోటని పేర్కొన్నారు. బాబు రెడ్డి మృతితో చల్లాపల్లి గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

## ఆనాధ ఆశ్రమం నిర్వహించడం అభినందనీయం

ప్రజాభూమి, హిందూపురం




తల్లితండ్రులను కోల్పోయిన అనాధలకు, కుటుంబం నుండి ఆధారణ కోల్పోయి అష్టకష్టాలకు గురవుతున్న వృద్ధులకు, నిరాశ్రయులైన పేదలకు అన్నివిధాలా అండగా ఉంటూ.... అనాధ ఆశ్రమాన్ని నిర్వహించడం ఎంతో గొప్ప విషయం కేంద్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్, సీనియర్ బిజెపి నేత రమేష్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక లక్ష్మీపురంలో ఉన్న సహస్ర ప్రణామ్ అనాధ ఆశ్రమాన్ని మోడల్ కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు మార్చారు. శనివారం అనాధ ఆశ్రమం ప్రారంభోత్సవ సందర్భంగా నిర్వాహకులు ఆదిత్య, అధ్యక్షులు చంద్రాయుడు, డాక్టర్ శశిధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి వారికి సంపన్నులు, స్వచ్ఛంద సంస్థలు సహకారం అందివ్వాలని రమేష్ రెడ్డి కోరారు.

## లేపాక్షి టిడిపి కన్వీనర్ను సత్కరించిన మండల విలేకరులు



ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో నూతనంగా ఎంపికైన టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ను మండల విలేకరులు సత్కరించారు. ఈ సంద ర్భంగా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ, మండల అభివృద్ధిలో తనకు సహకరించాలని విలేకరులను కోరారు. మండల అభివృద్ధికి తగిన సలహాలను ఇవ్వాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని కన్వీనర్ అభిలాష్ తెలిపారు.

## ప్రజల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

### పులివెందుల కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ ధృవకుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేముల



కూటమి ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ధృవకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎడాది అవుతున్న హామీలను నేరవేర్చకుండా ఎప్పుడు ఇతర పార్టీలపై దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా పెట్టుకొందని చెప్పారు. రెండు పార్టీలూ ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేయడం తప్పా ప్రజల బాధలు మాత్రం రెండు పార్టీలకు కనిపించడం లేదన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగ యవత తల్లడిల్లుతున్నారని చెప్పారు. పండించిన పంటలకు మద్దతు ధర లేక రైతులు కూడ తలదించుకొంటున్నారని చెప్పారు. విద్య, వైద్యం ఖరీదుగా మారి పోయిందని చెప్పారు. మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం కూడ లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలి వేయండి శోచనీయం అన్నారు. కాంగ్రెసు పార్టీతోనే ప్రజలకు నిజమైన పాలన లభిస్తుందని చెప్పారు. మాటలు చెప్పే నాయకత్వం కాకుండా పని చేసి చూపించే నాయకత్వాన్ని ప్రజలు పెంచుకోవాలని కోరారు. అభివృద్ధి, న్యాయం, భరోసా అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని చెప్పారు.

## యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే ఆరోగ్యం మెరుగు

### జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. శనివారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా అనంతపురం పట్టణం బళ్ళారి రోడ్డు ఎం వై ఆర్ కళ్యాణమండపంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. డిఎం అండ్ హెచ్ ఓ ఈబి దేవి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నకు తప్పకుండా హాజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డి ఎం అండ్ హెచ్ ఓ డా. ఈబీదేవి, డిపిఓ నాగరాజు, డిఐపిఆర్ఓ పి. గురుస్వామి శెట్టి, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ భాస్కర్, డాక్టర్ లాల్య నాయక్, ఈషా ఫౌండేషన్ స్వామీజీ దక్షరి, ఈషా ఫౌండేషన్ వాలంటీర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, యోగా గురువులు కటకం కృష్ణవేణి, గురు రాజారావు, అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్, పంచాయతీరాజ్ సిబ్బంది, సచివాలయాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక భావనలతో జీవించాలి -పేదల పట్ల ప్రేమ,దయ చూపించాలి

**-బక్రీద్ ప్రార్థనల్లో మౌలానా అబ్దుల్ మన్నన్**
**-శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో బక్రీద్ పండుగ ఒకటని, త్యాగానికి ప్రతీకగా నిలచినది ఈ పండుగేనని మౌలానా అబ్దుల్ మన్నన్ బక్రీద్ పండుగను పురస్కరించుకుని తన ఉపన్యాసంలో పేర్కొన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని అహ్మద్ నగర్, బసవనపల్లి మద్రాసా, ఈ అన్వర్ ఉలూమ్, ఐలే హదీస్ ఈ వహదియాలో, మద్రాస దారుల్ ఉలూమ్ హుసేనియా, జామియా షంషు ల్ ఉలూమ్ పరిగి రోడ్, మద్రాసా ఈ నూరుల్ ఇస్లాం మోడల్ కాలనీ, పట్టణంలోని ఆర్ పిజిటి రోడ్డులో ఉన్న జామియా మసీదు ఈద్గా, శాంతి నగర్ లో ఉన్న ఈద్గా బిలాల్, ముక్కడి పేటలో ఉన్న గౌసియా మసీదు, రహమత్ పూర్ ఈద్గా, నిక్కంపల్లి ఈద్గా, కోటలో ఉన్న అబ్దుల్లా ఈర్గా, మేళాపురం సున్ని ఈద్గా, కొట్నూరు ఈర్గా, మోడల్ కాలనీ ఈద్గా మైదానాలలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలను ఆచరించారు. ఈ సందర్భంగా మౌలానాలు పండుగ విశిష్టత గురించి వివరించారు. భగవంతుని ప్రేమ ముందు ఏది సాటిలేదని, సాటి రాదని, సర్వజనులకు సందేశం ఇచ్చే పర్మదినమే ఈదుల్ హాజ(బక్రీద్). భగవంతుని ప్రేమ సంపాదించడానికి కన్న కుమారున్ని కూడా త్యాగం చేసి ఒక దివ్య సందేశాన్ని ప్రపంచానికి అందజేసిన ఘనత ఇబ్రహీం ఖలీల్ ఉల్లాకు దక్కుతుందన్నారు. హజరత్ ఇబ్రహీం మానవులు ఇచ్చే బలిదానాలు, రక్తమాంసాలు నా దగ్గరకు చేరవు, కేవలం భక్తి ధానం మాత్రమే నేను గ్రహిస్తానని, భగవంతుడు ఇబ్రహీంకు సందేశం ఇచ్చాడన్నారు. ఈ సందేశానికి సంకేతంగా ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. భగవంతుని ప్రేమ ఎటువంటిదో నిరూపించే ఈ సంఘటన చాలా ఆసక్తికరంగా ఉంటుందని, ఇస్లాం మతాన్ని భగవంతుని ఆదేశాలను తూ.చ. తప్పకుండా అమలు చేయడానికి ఇబ్రహీం అనే ప్రవక్త సౌదీ అరేబియా దేశంలో ప్రచారం జరిపేవారు. హజరత్ ఇబ్రహీం దంపతులకు సంతానం లేదు. వీరిరువురి వృద్ధులు అవుతున్నారు. ఓ సారీ దేవదూత జిబ్రాయిల్ ద్వారా అల్లా ఓ సందేశాన్ని పంపుతాడు. ఈ దంపతులకు సంతానం కలుగుతుందని ఆ సందేశ సారాంశం. దీంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోతాయి. భార్య గర్భవతి అయిందని ఎలా గ్రహించాలని, దేవ దూత ఇబ్రహీం ప్రశ్నిస్తాడు. ఆమె గర్భవతి కాగానే నీవు మూగవాడివి అవుతావని, తరువాత సంతానం కలిగిన అనంతరం నీకు మాటలు వస్తాయన్నారు. ఇది చెప్పి దేవదూత అదృశ్యం అవుతాడన్నారు. అల్లా ఆదేశానుసారం ఇబ్రహీం దంపతులకు ఒక సంతానం కలుగుతుంది. ఇతనికి ఇస్మాయిల్ జలీవుల్లా అని నామకరణం చేస్తారు. లేకలేక కలిగిన సంతానం కనుక తన కుమారున్ని చాలా గారాభంగా చూసుకుంటారన్నారు. హజరత్ ఇస్మాయిల్ కు 10వ యేట రాగానే తండ్రి ఇబ్రహీంకు ఒక కల వస్తుంది. దాన్ని పీడకలగా భావించిన ఇబ్రహీం పరిహారంగా వంద ఒంటెలను దానం చేస్తాడన్నారు. అయితే వరుసగా రెండు మూడు రాత్రులు ఇదే విధంగా కలలు వస్తాయి. చివరకు తన కుమారుడైన ఇస్మాయిల్ జలీవుల్లాను బలి కోరుతున్నదని భావించిన ఇబ్రహీం తన కుమారున్ని సైతం బలి ఇవ్వడానికి సిద్ధపడడం వల్లే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిరూపంగా నిలిచిందని మౌలానాలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

బక్రీద్ పండుగను పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, టిడిపి నాయకులు అమర్నాధ్ తో పాటు ఇతర నాయకులు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు చేసి, అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జామీయ మసీదు కమిటీ ముతవల్లి సూరూల్లా, కమిటీ వారితో పాటు వివిధ మసీదు ముతవల్లిలు అందరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.

## బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి-ఘనంగా బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



బ్రాహ్మణులు అని రంగాల్లో రాణించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ, ప్రధాన కార్యదర్శి హెచ్. కె.మనోహర రావు, ప్రధాన కోశాధికారి పులిపాక ప్రసాద్ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సేవ సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని మురళీ దేశాయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ రావు అధ్యక్షత వహించి పతాక ఆవిష్కరణ గావించారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి దోనెపూడి శ్రీవాణి జెండా వందన గీతము ఆలపించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారుతి రావు, రాజేంద్ర ప్రసాద్, కల్లూరు ఆదినారాయణ, శివానందం మాట్లాడుతూ, బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. బ్రాహ్మణ సమాఖ్య పురోభివృద్ధి కోసం ఎంతోమంది పెద్దలు కృషి చేశారని, వారి ఆశయ సాధన కోసం ఐకమత్యంతో పనిచేద్దామని సూచించారు. అనంతరం బ్రాహ్మణ సమాఖ్య ఆవిర్భావం, దాని అవశ్యకత, సంఘం యొక్క లక్ష్యాలు, వాటిని సమైక్యంగా కలిసి కార్యరూపం ఎలా చేసుకోవాలి, సంఘం అభివృధి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి మల్లిఖార్జున, జిల్లా ఉపాధ్యక్షులు రామమూర్తి, కార్యవర్గ సభ్యులు సతీష్ కోర్టు వెంకటరమణ, రాఘవేంద్ర, రామకృష్ణ, రాజశేఖర్, అనితాలక్ష్మి, సీమ, జి. రవీంద్ర నాథ్, డి. వాసుదేవరావు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి జిల్లాలో దళిత మైనర్ బాలికపై అత్యాచార ఘటన అత్యంత అమానవీయం

**ఈ దురాగతానికి పాల్పడ్డ 14 మంది నిందితులు అధికార పార్టీకి చెందినవారే**
**తక్షణమే వారిని అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలి**
**వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ శ్రీమతి వరుదు కల్యాణి డిమాండ్**
**మహిళల రక్షణలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది**
**రెడ్ బుక్ రాజ్యాంగం, కక్ష సాధింపు తప్ప ఈ ప్రభుత్వానికి మరేం పట్టవు**
**ప్రజలను, పాలనను పూర్తిగా గాలికొదిలేసింది**
**వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి.**



ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం.

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఏడుగుర్రాల పల్లెలో దళిత మైనర్ బాలికపై టీడీపీ కార్యకర్తలు అత్యాచారానికి పాల్పడిన ఘటనపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలు, ఆడపిల్లల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దాదాపు ఆరునెలలలుగా అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన 14 మంది యువకులు బాధిత బాలికపై అత్యాచారం చేయడమే కాకుండా వీడియో తీసి బెదిరించిన ఘటన సభ్యసమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. సాక్షాత్తూ అధికార పార్టీ ఎమ్మెల్యే పరిటాల సునీత సొంత గ్రామం వెంకటాపురానికి కూతవేటు దూరంలో ఈ ఘటన జరగడం అత్యంత దుర్మార్గమని... కేవలం అధికార పార్టీ అండ చూసుకునే నిందితులు ఈ దురాగతానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఓ దళిత మహిళ హోంమంత్రిగా ఉన్నా కూడా.. రాష్ట్రంలో ఓ దళిత మైనర్ బాలికకు అన్యాయం జరిగితే నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మద్యం, గంజాయి, డ్రగ్స్ విచ్చల విడిగా దొరుకుతున్నాయని...జరుగుతున్న అఘాయిత్యాలకే ఇవే కారణమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే గంజా, డ్రగ్స్ ను అణిచివేస్తామని ఘనంగా ప్రకటించిన చంద్రబాబు... ఆ దిశగా తీసుకున్న చర్యలేవీ లేవన్నారు. కేవలం విపక్ష పార్టీల నేతలపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ కక్ష సాధింపు చర్యల్లో మునిగితేలుతున్న కూటమి ప్రభుత్వం... శాంతిభద్రతల పరిరక్షణలోనూ, మహిళల రక్షణలోనూ పూర్తిగా విఫలమైందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన దిశ యాప్ ,దిశ పోలీస్ స్టేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం... మహిళల రక్షణను గాలికొదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పాలన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట ఆడబిడ్డలపై అకృత్యాలు జరుగుతున్నా.. ప్రభుత్వం మొద్దునిద్రపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోజూ ఏదో ఒక చోట ఆడబిడ్డలపై అకృత్యాలు జరుగుతున్నా... ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తప్పు చేస్తే..తెనాలిలో బహిరంగంగా శిక్షించినట్టు చేయడం తప్పేంటన్న హోంమంత్రి.... సత్యసాయి జిల్లాలో మైనర్ దళిత బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డ టీడీపీకి చెందిన నిందితులను ఎందుకు ఆ తరహాలో శిక్షించడం లేదని నిలదీశారు. కేవలం ప్రభుత్వ ఉదాసీనత వల్లే వరుసగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. దిశ తరహాలో బాధితులకు అండగా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, నిందితులకు సకాలంలో శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో బ్రాహ్మణులపై యథేచ్ఛగా దౌర్జన్యం

**బ్రాహ్మణులను కూటమి ప్రభుత్వం బలహీనులుగా చూస్తోంది**
**అందుకు తార్కాణమే విజయవాడలో శాతవాహన కాలేజీ కూల్చివేత**
**విద్యా శాఖ మంత్రి లోకేష్ దీనికి సమాధానం చెప్పాలి**
**మొత్తం ఈ దౌర్జన్యకాండపై న్యాయ పోరాటం చేస్తాం**
**:మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో బ్రాహ్మణులపై యథేచ్ఛగా దౌర్జన్యాలు సాగుతున్నాయని, వారిని కూటమి ప్రభుత్వం బలహీనులుగా చూస్తోందని, అందుకు విజయవాడలోని శాతవాహన కాలేజీ కూల్చివేత తార్కాణంగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వెల్లడించారు. కాలేజీని కూల్చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారన్న ఆయన, దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూల్చిన కాలేజీ శిధిలాల కింద విద్యార్థుల సర్టిఫికెట్లు ఉన్నా, కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆయన ఆక్షేపించారుఇటీవలే శాతవాహన కాలేజీ ప్రిన్సిపాల్ కిడ్నాప్నకు గురయ్యారని, కాలేజీకి చెందిన 5 ఎకరాల భూమిపై కొందరి కన్ను పడిందని, ఆ భూమి కబ్జా కోసమే ఈ దౌర్జన్యం, కూల్చివేత సాగిందని చెప్పారు. కోర్టు తీర్పు ఉందని ఎలాంటి దౌర్జన్యమైనా చేస్తారా? అని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మల్లాది విష్ణు ప్రశ్నించారు.

**కూలుస్తుంటే కళ్లప్పగించి చూస్తున్నారా:** రాష్ట్రంలో రెడ్బుక్ పరిపాలన నడుస్తోంది. బ్రాహ్మణులను చిన్నచూపు చూస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వం, వారిపై దౌర్జన్యాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. విజయవాడలో ఏకంగా శాతవాహన కాలేజీని కూలుస్తున్నా కళ్లప్పగించి చూశారు తప్ప, దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. కూల్చిన కాలేజీ శిధిలాల కింద విద్యార్థుల విలువైన సర్టిఫికెట్స్ ఉన్నాయి. కాలేజీ యాజమాన్యం వాటిని భద్రపర్చే అవకాశం కూడా ఇవ్వకుండా రాత్రికి రాత్రి హేయంగా కాలేజీని కూల్చేశారు.

**విలువైన భూమిపై కన్ను:** విజయవాడలో శాతవాహన కాలేజీకి 5 ఎకరాల భూమి ఉంది. నగరంలో ఖరీదైన ప్రదేశంలో కాలేజీ ఉంది. ఆ భూమిపై కన్నేసిన కొందరు, కొన్నాళ్లుగా అనైతికంగా వ్యవహరిస్తున్నారు. వారం, పది రోజుల ఏకంగా కాలేజీ ప్రిన్సిపాల్ను కిడ్నాప్ చేశారు. ఆయన్ను బెదిరించి, బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఉదాసీనంగా వ్యవహరించారు. ఆ తర్వాత కోర్టు తమకు అనుకూలంగా ఆదేశాలు ఇచ్చిందంటూ, రాత్రికి రాత్రే కాలేజీని నేలమట్టం చేశారు. కాగా, శాతవాహన కాలేజీకి చెందిన భూమి కోసం అధికార పక్షంలోనే రెండు వర్గాలు కొట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇంత జరుగుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? ప్రభుత్వం నిద్ర పోతోందా? లేక నిద్ర పోతున్నట్లు నటిస్తోందా?.

**ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే..:** శాతవాహన కాలేజీపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ఈ దౌర్జన్యాలకు బాధ్యులైన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. కాలేజీని వెంటనే తిరిగి నిర్మించాలి. లేని పక్షంలో దీనిపై పార్టీ పరంగా న్యాయపోరాటం చేస్తాం. అవసరమైతే సుప్రీంకోర్టు తలుపు తడతామని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు చెప్పారు.

## ఒంటిమిట్టలో ఘనంగ బక్రీద్ పండుగ వేడుకలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల కేంద్రమైన ఒంటిమిట్టలో బక్రీద్ పండుగ వేడుకలు శనివారం నాడు మలకాటుపల్లి మదరసా,మండపం పల్లి రాచపల్లి,సీతాపురం,నరసన్న గారి పల్లి, స్థానిక ఈద్గాల వద్ద ఘనంగా జరుపుకు న్నారు ఈ సందర్భంగా ఉదయం 8:30 కు ఒంటిమిట్ట కడప చెన్నై జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈద్గా వద్దకు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని బక్రీద్ పండుగ ప్రార్థనలు జరుపుకున్నారు ఈద్ నమాజ్ అనంతరం ఆచార పూర్వకంగా గొర్రెలు,మేకలు పొట్టేలు,బలి ఇవ్వడం జరుగుతుంది. ఈ బల్లి నుండి పొందిన మాంసాన్ని మూడు భాగాలుగా విడగొట్టి ఒక్కో భాగం కుటుంబానికి, మరొకటి బంధువులకు,మిగిలిన దాన్ని పేదలతో కలిసి పంచుకుంటారు ఇది మానియా విలువలు సమానత్వ భావనలను ప్రతిబింబిస్తుంది బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు కొత్త బట్టలు ధరించి సీట్లు తయారుచేసి స్నేహితులు బంధువులతో ఆనందంగా జరుపుకున్నారు సామాజిక బాధ్యతగా పేదలకు సహాయం చేయడం అవసరమైన వారికి దానధర్మాలు చేయడం కూడా ఈ బక్రీద్ పండుగ లో భాగమే అని భావిస్తారు ఈ ప్రార్థన తో పాటు మత గురువు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించడంతోపాటు దానధర్మాలపై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సత్తార్, డీలర్ మస్తాన్, డాక్టర్ జిలాని భాష, అమానుల్లా , తాజుద్దీన్, జాకీర్ హుస్సేన్, షేక్ అహ్మతుల్లా, చాంద్ బాషా, ముస్తఫా, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీదు పండుగ వేడుకలు
### - ఈద్గాలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాభూమి, పులివెందుల



త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు ప్రాతినిధ్యం వహించి, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీరామ హాల్ రోడ్డు, పార్నపల్లె రోడ్డు లో ఉన్న ఈద్గా లలో నమాజ్ నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి, సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు.మానవత్వాన్ని, సహాయ సహకారాన్ని నేర్పే పండుగ అని వారన్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈద్గాలలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించా రు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగక జరగకుండా డి. ఎస్. పి మురళి నాయక్ ఆధ్వర్యం లో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ప్రభుత్వ సేవలు మూడు రోజులు పాటు తాత్కాలికంగా రద్దు

ప్రజాభూమి, పులివెందుల



గ్రామ,వార్డు సచివాలయ శాఖ వారు నిర్వహిస్తున్న ఏపీ సేవ పోర్టల్ ను మైక్రోసాఫ్ట్ అజుర్ క్లౌడ్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డేటా సెంటర్ కి తరలింపు (మైగ్రేషన్) చేపడుతున్న నేపథ్యంలో దాదాపు పది ప్రభుత్వ సేవలను తాత్కాలికంగా ప్రభుత్వం రద్దు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు తెలి పారు.ఆదాయ ధృవీకరణ పత్రం,సమగ్ర ధృవీకరణ పత్రము,భూమి మ్యూటేషన్లు,రేషన్ కార్డు,ఇల్లు స్థల పట్టాలు,వృద్ధాప్య ధృవీకరణ పత్రాలు, వివాహ ధృవీకరణ పత్రాలు,రెవెన్యూ వాటర్ టాక్స్,పట్టణ పరిపాలన సంబంధిత సేవలు, మత్స్యశాఖ సేవలు ఈ నెల 7 వ తేది ఉదయం నుండి 10 వ తేది రాత్రి వరకు ఏపీ సేవ పోర్టల్ ద్వారా అందించు సేవలను నిలుపుదల చేసినట్లు కమిషనర్ తెలిపారు.11 వ తేది నుండి సేవలు యధావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపా రు.ఈ విషయములో ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించవలసినదిగా ఆయన కోరారు.అలాగే ప్రభుత్వ ఆదేశముల మేరకు ప్రభత్వ వైద్యుల సమక్షములో 75 సం. లు పైబడిన వారికి మునిసి పల్ కార్యాలయము లో 8 వతేది ఉదయం 7.00 గ లకు యోగా గురువుల చేత ఉచిత యోగా శిక్షణా కార్యక్రమము నిర్వహించబడుతుందని,కావున ఆసక్తి గల వారు సదరు యోగా శిక్షణా కార్యక్రమ ము నందు పాల్గొనవలసినదిగా కమిషనర్ రాముడు కోరారు.

## ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



ఎస్జిటి ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ కాకుండా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉపాధ్యా యులు డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర ఉపా ధ్యాయ సంఘాల పిలుపు మేరకు స్థానిక పులివెం దుల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో అధికారులు నిర్వహించతలసిన వెబ్ కౌన్సిలింగ్ హెల్ప్ లైన్ సెంటర్ దగ్గర ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పులివెందుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వెబ్ కౌన్సిలింగ్ లో ఉపాధ్యాయులు ఎక్కువ ఆప్షన్లు నమోదు చేసు కోవాల్సి వస్తుందని, దానివల్ల ఉపాధ్యాయులు చాలా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కావున కచ్చితంగా ముందుగా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలకు మాట ఇచ్చిన విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టాలి అని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే నేడు డీఈఓ కార్యాల యం వద్ద అందరం కలసి నిరసన చేపడతామని వారు హెచ్చరించారు.అనంతరం విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ టి యు, వైఎస్ఆర్టీఎఫ్, పి ఆర్ టి యు,హెచ్ఎం అసోసియేషన్ హిందూ ఉపాధ్యా య సంఘం, ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు

## ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీచేసిన జనసేన నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయితీలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు రంగసముద్రం గ్రామపంచాయతీ ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల జనసేన నాయకులు నగిరి రమణయ్య, రామాయణపు రామ్మోహన్, పాత కడప సిద్దయ్య పిన్నం గురప్ప, నగిరి శ్రీనివాసులు మరియు కొత్త రామాయణపు వీధి ఉపాధి హామీ శ్రామికులు అలాగే రంగసముద్రం గ్రామపంచాయతీలో 200 వరకు ఉపాధి హామీ శ్రామికులకు పోరుమామిళ్ల జనసేన పార్టీ తరపున మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.

## తపస్య జూనియర్ కాలేజ్ ఇంటర్ ఫలితాలలో విద్యార్థుల విజయకేతనం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని తపస్య జూనియర్ కాలేజ్ విద్యార్థులు శనివారం విడుదలైన ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాలలో టౌన్ ఫస్ట్ సాధించి విజయకేతనం ఎగరవేసిందని కళాశాల కరస్పాం డెంట్ ఏ చంద్ర ప్రసాద్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఉత్రేక్ష 465 మార్కులు సాధించి పులివెందుల టౌన్ ఫస్ట్ గా నిలిచిందన్నా రు. భవ్య శ్రీ 452, గంగా లలిత 426, గంగా కార్తీక్ 422, తేజశ్రీ సాయి 421, నరసింహారెడ్డి 419, యోగ మునింద్రారెడ్డి 416, దివ్యశ్రీ 416, స్నేహలతా రెడ్డి 411, వెంకట సుదర్శన్ 410, నవీన్ 409, లేఖన 406, చంద్ర మైత్రేయ రెడ్డి 404 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు మార్కులు సాధించడంతో ప్రిన్సిపల్ రవిశంకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి లు విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## మ్యాన్యువల్ కౌన్సిలింగ్ లోనే బదిలీలు చేపట్టాలి: ఇచ్చిన హామీ అమలు చేయరా!

ప్రజాభూమి పోరుమామిళ్ల :



అధిక సంఖ్యలో ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు చేపడతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఉపాధ్యాయసంఘాల ఐక్యవేదిక నాయకులు యు.సుబ్రమణ్యం, కె.చెన్నయ్య,బి.రాంభూపాల్ రెడ్డి, కె.రామక్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు.పోరుమామిళ్ల రీజియన్ యందలి ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని ఎంఇవో ఆఫీసు దగ్గర నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయసంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో విద్యాశాఖ కార్యదర్శి,కమీషనర్ ఎస్జీటీలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చి,ఇపుడు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టడానికి చర్యలు చేపట్టడం అన్యాయమన్నారు.బదిలీకి ధరఖాస్తు చేసుకున్న ఒక ఎస్జీటి ఉపాధ్యాయుడు వేల సంఖ్యలో వెబ్ ఆప్షన్లు పెట్టుకోలేక,అనుకున్న స్థానాలు పొందలేక అష్టకష్టాలు పడుతున్న పరిస్థితులలో మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలా కాక బలవంతంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని చూస్తే,వెబ్ కౌన్సిలింగ్ ను బహిష్కరిస్తామన్నారు. ఏమాత్రం ఆర్థిక సంబంధం లేని బదిలీల విషయంలోనే ఇలా మోసం చేస్తే,ఇక మిగిలిన అంశాలలో ప్రభుత్వ వైఖరి ఏవిధంగా ఉంటుందో దీనిని బట్టే అర్థమవుతుందన్నారు.ఉపాధ్యాయులందరూ వెబ్ ఆప్షన్లు ఇవ్వకుండా నిరసనను తెలియజేయాలన్నారు. ఇచ్చిన మాటను తప్పి బలవంతపు బదిలీలు చేపడితే ఉపాధ్యాయసంఘాల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలుచేపట్టాలన్నారు. ఉపాధ్యాయులందరూ ఆదివారం జరిగే డిఇవో ఆఫీసు ముట్టడి కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు వి.వి.క్రిష్ణారెడ్డి,చంద్రహాసరెడ్డి,బాలరాజు,శ్రీనివాసులు,సత్తార్,ఈశ్వరరావు,జాషువా,గురయ్య,బాలచంద్ర,రమణ, పుల్లయ్య,వెంకటరెడ్డి,జయరామిరెడ్డి,ప్రదీప్,సిద్దారెడ్డి,భాష ,చెన్నక్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చమర్తికి ఘనస్వాగతం పలికిన కోన రాచపల్లి తెలుగు తమ్ముళ్లు

**శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న చమర్తి.**
**కోన రాచపల్లి నందు బండలాగుడు పోటీలను ప్రారంభించిన చమర్తి.**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల పరిధిలోని కోనరాజు పల్లి గ్రామంలో గ్రామస్తులు ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి తృతీయ వార్షికోత్సవాలకు అతిథిగా హాజరైన శనివారం నాడు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారికి గ్రామస్తులు బ్యాండ్ వాయిద్యాల మధ్య టపాసులు పేలుస్తూ ఘన స్వాగతం పలుకుతూ చమర్తికి మరియు తెలుగు తమ్ముళ్లకు దుశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించిన కోన రాచ పల్లి గ్రామస్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. అంతేకాకుండా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన జోడెద్దుల బండలాగుడు పోటీలను చమర్తి ప్రారంభించడం జరిగినది. అంతేకాకుండా అక్కడ ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలకు మొదటి బహుమతిగా రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుగారు 50,000 వేల రూపాయలు ప్రకటించడం జరిగినది. రెండవ బహుమతిగా గీతాంజలి విద్యాసంస్థల అధినేత గీతాంజలి రమణ 40,000, మరియు ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మరియు ఎస్వీ రమణ వారిరువురూ కలిపి మూడో బహుమతిగా 30,000 వేల రూపాయలు ప్రకటించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, గీతాంజలి రమణ,ఎస్ వి రమణ,బొబ్బిలి రాయుడు, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,రమణ, మాజీ సర్పంచ్ బాలి పోగు సుబ్బయ్య, మాజీ సర్పంచ్ భాష, ఎస్ మస్తాన్, ముద్దు కృష్ణారెడ్డి, దేవగిరి సుబ్బ నరసయ్య, సగినాల నరసింహులు, వెంకటరమణ, బన్నీ, సుబ్బానాయుడు, మహేష్ నాయుడు,సుబ్రహ్మణ్యంనాయుడు,పరుశురాం నాయుడు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు, మహిళలు, గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## వరుణ్ హై స్కూల్ కు ప్రతిభా అవార్డు :కారస్పాండెంట్ ఈ వి రమణారెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం లోని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు ప్రతిభా అవార్డు దక్కింది 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా అవార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసినదే బ్రహ్మంగారిమఠంలోని వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పదవ తరగతి చదివిన ఎల్ వెంకట చరణ్య కు ప్రతిభ అవార్డు దక్కినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయుడు డీ ప్రణయ్ కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ 1993లో ప్రారంభమైన మా పాఠశాల గత 33 సంవత్సరాలుగా బ్రహ్మంగారి మఠం మండలంలో అద్భుత ఫలితాలను సాధించడంతోపాటు క్రమశిక్షణకు నాణ్యమైన చదువుకు మారుపేరుగా వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అన్నారు ఇప్పటివరకు మా పాఠశాలలో అనేకమందికి ప్రతిభా అవార్డులు గతంలో వచ్చాయని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం లేక వచ్చాక మళ్ళీ ప్రతిభ అవార్డులను ప్రకటించిందని అందులో కూడా మా పాఠశాల విద్యార్థిని యల్ వెంకట శరణ్య ఉందన్నారు. అంతేకాకుండా మా పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థినీ విద్యార్థులు దేశ విదేశాలలో సైతం అనేకమంది ఇంజనీర్లుగాను సైంటిస్టులు గాను పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రతిభ అవార్డు వచ్చేందుకు కృషిచేసిన మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు భవిష్యత్తులో కూడా ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ఆశీర్వదించారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా బక్రీద్ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం వేంపల్లెలోని మదీనాపురం, బిస్మిల్లా మసీదు, ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలకు ముందు బక్రీద్ పండుగ విశిష్టతను మత గురువులు ముస్లిం సోదరులకు తెలియజేశారు. దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని మత గురువులు వ్యాఖ్యానించారు. అలాగే సమాజం కోసం త్యాగం చేయాలనే సందేశం బక్రీద్ పండుగ ఇస్తుందని చెప్పారు. వేంపల్లె మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఈద్గాల వద్దకు ముస్లిం సోదరులు అంతా కొత్త బట్టలను ధరించి వెళ్లారు. దీంతో ఈద్గా మైదానం ముస్లిం సోదరులతో కిటకిటాడింది. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలు ప్రార్థనలు చేసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ. నరసింహులు, ఎస్ఐ రంగారావు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగ అందరి ఇళ్లలో సంతోషాలు నింపాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ. సతీష్ కుమార్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి లు చెప్పారు. బక్రీద్ ప్రత్యక ప్రార్థనల్లో ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు!
### - సీఐ. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె



ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకొంటామని సీఐ. నరసింహులు చెప్పారు. శనివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ పై తోపుడు బండ్ల వ్యాపారులుకు, మోటర్ బైకు వాహనదారులకు, సూచనలు ఇచ్చారు. అలాగే వాహనాలను తనిఖీ చేసి రికార్డులు లేని వాటికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని చెప్పారు. రికార్డులు లేని వాహనాలకు జరిమానాలు విధించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. లైసెన్సులు కలిగిన వారు మాత్రమే వాహనాలను నడపాలని చెప్పారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రంగారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాభూమి, వేంపల్లె



క్రీడల ద్వారా మానసికంగా ఉల్లాసంగా ఉంటారని వేంపల్లి సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు పేర్కొన్నారు. గత పది రోజులుగా స్థానిక జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శనివారంతో ముగిసాయి. చివరగా ఫైనల్లో నందిమండలం టీం తో వేంపల్లి టీం లు తలపడ్డాయి. నంది మండలం టీం విన్నర్ గా వేంపల్లి టీం రన్నర్ గా నిలిచాయి. సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి 20వేల తో పాటు షీల్డ్ అందజేశారు. రెండవ బహుమతి 15 వేలు సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు తన సొంత నిధులను అందజేశారు. బెస్ట్ బ్యాట్స్ మెన్ గా పీటర్, బెస్ట్ బౌలర్ గా యేసయ్య, బెస్ట్ ఫీల్డర్ గా సాయి లకు కన్సిలేషన్ బహుమతులను అందజేసినట్లు క్రికెట్ ఆర్గనైజర్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కశిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్. వేణు గోపాల్, వైయస్ఆర్సీపీ నాయకులు మదార్, రాహుల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి గుడ్ బై చెప్పిన సుగవాసి బాలసుబ్రమణ్యం..
### సిఎం చంద్రబాబుకు రాజీనామా లేఖ..

ప్రజాభూమి, అన్నమయ్య





సుగవాసి బాలసుబ్రమణ్యం
రాయచోటి

Date : 07-06-2025

TO
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు.

ఆర్యా
ప్రజల సలహాలను, సూచనలను, అభిప్రాయాలను, మనోభావాలను గౌరవిస్తూ నేను తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నాను.

నమస్తే

భవదీయుడు,
సుగవాసి బాలసుబ్రమణ్యం
రాయచోటి.

అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బిగ్ షాక్ తగిలింది. గత ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలైన సుగవాసి బాలసుబ్రమణ్యం టీడీపీకి గుడ్‌బై చెప్పారు.. తన రాజీనామా లేఖను టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పంపారు. "ప్రజల సలహాలను, సూచనలను, అభిప్రాయాలను, మనోభావాలను గౌరవిస్తూ నేను తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నాన" అంటూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

ప్రజా భూమి, రామచంద్రపురం




రాస్ కె.వి.కె తిరుపతి వారి ఆద్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శనివారం రామచంద్రాపురం మండలం లోని మిట్టూరు, నడవలూరు, కమ్మకండ్రిగ గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్య శాస్త్రవేత్త డి.అనూష , ఐ.సి.ఏ.ఆర్ శాస్త్రవేత్త భరత్ కుమార్, ఆర్ ఏ.ఆర్ యస్ వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి,వేణుగోపాల్, పశువైద్యాధికారి డాక్టర్. గంగరాజు , గ్రామ సహాయక వ్యవసాయ అధికారులు మరియు సర్పంచ్ పాల్గొని రైతులకు, మహిళలకు, రానున్న ఖరీఫ్ లో సాగు చేసే పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలు, ప్రధాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్దతులు, భూసార పరీక్ష ప్రాముఖ్యత మరియు భూసార పరీక్ష పత్ర వినియోగం, వ్యవసాయ అనుబంద రంగాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన కోళ్ళ పెంపకం, గొర్రెల పెంపకం, పశుపోషణ మరియు యాజమాన్యం, వ్యవసాయంలో డ్రోన్ ల వినియోగం మొదలైన అంశాల గురించి అవగాహన కల్పించి, రైతు శాస్త్రవేత్తల చర్చా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి శాఖ వారు వారి శాఖలోని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. రాస్ కెవికె పశువైద్య శాస్త్రవేత్త డా.డి.అనూష మాట్లాడుతూ జిల్లాలో కెవికె ద్వారా జరుగుతున్న పలు కార్యక్రమాలు, ప్రకృతి వ్యవసాయం , వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమ ఉద్దేశం గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు.

# రైతు అప్పుల బాధతో ఆత్మహత్య

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సుందరయ్య కాలనీకి సమీపంలోని పొలంలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు పెద్ద ఎలమందయ్య (55)7 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని మిరప పంట సాగు చేయగా పంటకు గిట్టు బాటు ధర రాకపోవడంతో అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపిన కుటుంబ సభ్యులు

# ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు శాసనసభ్యులు కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కాపురం పట్టణంలోని పెదనాగులవరం రోడ్డులో ఉన్న ఈద్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిక అని ఈద్గా ఒక పవిత్ర స్థలమని తాను గుడికి వెళ్లినట్టే అల్లాహ్ కు తన కష్టాలు చెప్పుకుంటానని తాను చిన్నప్పుడు నుంచి ముస్లిం సోదరులతోనే కలిసిమెలిసి పెరిగానని గుర్తు చేశారు. ప్రతి ఎన్నికల్లో ముస్లిం సోదరులు తనకి సంపూర్ణమద్దతుతెలియజేస్తుంటారని సాధ్యమైనంత వరకు వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తుంటానని అన్నారు.

# హెల్మెట్ ధరించి, సరైన రికార్డులు కలిగి వాహనాలు నడపాలి సిఐ సుబ్బరామిరెడ్డి..!

ప్రజా భూమి, చంద్రగిరి




ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారు లోని ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించి, డ్రైవర్ తమ వాహనాల రికార్డులను వెంట ఉంచుకొని ప్రయాణించాలని చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి సూచించారు. చంద్రగిరి లో తరచూ తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, వాహనదారులు కు అవగాహన కల్పిస్తున్నారు. రికార్డు లేని వాహనాలను స్వాధీనం చేసుకుని, జరిమానాల విధిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగాహెల్మెట్ దారణ చేసి, ప్రమాదాల నుండి సురక్షితంగా బయటపడాలని ఆయన సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ,ఆయన కఠినంగా చట్టపరంగా చర్యలు తీసుకొంటున్నారు. మండలం గురించి పూర్తి అవగాహన కలిగే లోపే, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు బదిలీ చేస్తుండటం పట్ల స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సి.ఐ. సుబ్బరామిరెడ్డి బదిలీ వార్త అనధికారికంగా హల్ చేస్తుండటం తో, పేద ఫిర్యాదు దారులు మధనపడుతుండటం విశేషం. అనతి కాలంలోనే ఆయన ఎన్నో కేసులు పరిష్కరించినట్లు సమాచారం. ఒక్క సిఐ అనే కాకుండా, మండల అధికారులును కొద్దిరోజులు వారికి కేటాయించిన ఆ స్థానంలో కొనసాగిస్తే ప్రజలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని స్థానికులు వాపోతున్నారు.

# హెలిఫ్యాడ్ స్థల పరిశీలన చేస్తున్న తలశిల,బుచేపల్లి,అన్నా కృష్ణ చైతన్య బన్ని



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం టౌన్ నందు పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతు ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మాజిముఖ్యమంత్రి,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని పొదిలి పట్టణానికి విచేయుచున్న సందర్భంగా హెలిఫ్యాడ్ స్థల పరిశీలన చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శాసనమండలి సభ్యులు తలశిల రఘురామ్ ,ప్రకాశం జిల్లా వైస్సార్ కాంగ్రెస్పార్టీఅధ్యక్షుడు,దర్శి శాసనసభ్యులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి,గిద్దలూరు మాజి శాసనసభ్యులు మార్కాపురం నియోజవర్గ వైసీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య పంచాయతీ రాజ్ రాష్ట్ర వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి , ప్రకాశం జిల్లా మాజి పి.డి.సి.సి.చైర్మన్వై.ఎమ్.ప్రసాద్ రెడ్డి(బన్నీ)తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ అవార్డుకు ఎంపికైన సాయి చైతన్య స్కూల్ విద్యార్థిని

## ప్రతిభ అవార్డుకు ఎంపికైన వేశపోగు జోషిత

ప్రజాభూమి మార్కాపురం



పెద్దారవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పెద్దారవీడు గ్రామానికి చెందిన వేశపోగు పురుషోత్తం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రథమ కుమార్తె జోషిత 559 మార్కులు రావడంతో ప్రతిభ అవార్డుతో పాటు 20 వేల రూపాయలు ప్రైజ్ మనీకి ఎన్నికైనట్లు మండల విద్యాశాఖ అధికారి పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు

# ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

ప్రజాభూమి, రామచంద్రపురం









తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.30 నుండి 8.00 గంటల మధ్య మిథున లగ్నంలో వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టం జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 5.30 నుండి 6.00 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద విశేషపూజా కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. మిథున లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వం స్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజారోహణ కార్యంలో గరుడారోహణం వీక్షించిన భక్తులు పునీతులు అవుతారని పురాణాలు చెబుతున్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది.

టిటిడి పటిష్ట ఏర్పాట్లు:

బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున టిటిడి పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది. బ్రహ్మోత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నదానం, ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, పుష్పాలంకరణలు, క్షేత్ర మహిమను తెలిపేలా ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటుచేశారు. ఎస్వీ మ్యూజిక్ కళాశాల, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయ ప్రాంగణంలో ధార్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని టిటిడి కోరుతోంది. అనంతరం ఉదయం 9.30 నుండి 11.00 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేపట్టారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ ఘనంగా జరిగిందిబ్రహ్మోత్సవాల్లో మొదటిదైన పెద్దశేష వాహన సేవ రాత్రి 7.00 నుండి 8.00 గంటల వరకు వైభవంగా జరిగింది

భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున పుష్పాలంకరణలు : బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాలంకరణలు రూపొందించారు. భక్తులకు వేసవిలో ఇబ్బంది లేకుండా చలువ పందిళ్లు, తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రథమ చికిత్స కేంద్రం, ఆయుర్వేద వైద్యశాల తదితర కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవ రాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టింపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివకుమార్, ఏవీఎస్వో శ్రీ సతీష్ కుమార్ ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెద్దశేష వాహనంపై శ్రీ వైకుంఠనాధుడి కటాక్షం

ప్రజాభూమి, రామచంద్రపురం



తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శనివారం రాత్రి పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వైకుంఠనాధుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఆదిశేషుడు తన పడగ నీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవలో డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈఓ శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, ఆలయ అర్చకులు , శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జూన్ 9 న చౌడేపల్లి మండలం బోయకొండ వద్ద యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ

## సుమారు 2 వేల మంది తో కార్యక్రమ నిర్వహణ

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు:



సోమవారం చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం వద్ద యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా పర్యటకశాఖ అధికారిని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ పై వివిధ శాఖల అధికారులు ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లు తో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రాంతాలలో యోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా ఇదివరకే కాణిపాకం, పులిగుండు నందు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, జూన్ 09 సోమవారం చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం వద్ద ఉ.7 గం.ల నుండి ఉ.8 గం.ల వరకు కార్యక్రమ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలనన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

# జనసంద్రమైన మంగినపూడి సముద్ర తీరం..

**మసులా బీచ్ ఫెస్టివల్ 3వ రోజూ రెట్టించిన ఉత్సాహంతో పర్యాటకుల సందడి..**

**వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, అమ్యూజ్మెంట్ రైడ్స్, సాంప్రదాయ హస్తకళల స్టాళ్లను పర్యాటకులు సందర్శించడంతో పెరిగిన రద్దీ..**

**అధిక సంఖ్యలో బిర్యానీ, ఐస్ క్రీమ్ స్టాళ్లు..**

ప్రజాభూమి ప్రతినిధి,మంగినపూడి బీచ్:





మసులా బీచ్ ఫెస్టివల్ కు గత రెండు రోజులుగా తరలి వస్తున్న అశేష పర్యాటకులతో మంగినపూడి బీచ్ సముద్ర తీరంలో మూడవ రోజూ శనివారం కోలాహలం కొనసాగింది. వచ్చిన పర్యాటకులతో మంగినపూడి సముద్ర తీరం జనసంద్రాన్ని తలపించింది. వివిధ ప్రాంతాల నుండి ఉదయం నుంచే పర్యాటకుల తాకిడి మొదలైంది. మసులా బీచ్ ఫెస్టివల్ 3వ రోజూ రెట్టించిన ఉత్సాహంతో పర్యాటకుల సందడి చేశారు. ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా.. హెలీ రైడ్, పార గ్లైడింగ్ ను ఎక్కి సరికొత్త అనుభూతి చెందారు. వాటిలో రైడింగ్ చేసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో క్యూ కడుతున్నారు. మరోవైపు చిన్నారులే కాకుండా పెద్దలు సైతం గుర్రపు స్వారీ చేసేందుకు ఆసక్తి చూపారు. పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు కావడంతో పెద్దలతో పాటు యువత సందడి చేశారు. బీచ్ ఫెస్టివల్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన అనేక రకాల ఫుడ్ స్టాళ్లు, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాళ్ల వద్ద రుచులను ఆస్వాదించారు. వినోదాలను అందించే జెయింట్ వీల్, ట్రైన్, విమానం, కొలంబస్, సముద్రంలో బోట్ రైడింగ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, కలంకారి, ఆప్కో చేనేత వస్త్రాలు, కొండపల్లి, లేపాక్షి బొమ్మలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బందరు లడ్డు, బందరు హల్వా, బాదం పాలు, కాకినాడ ఖాజా, విజయ డైరీ పాల ఉత్పత్తులు, రోల్డ్ గోల్డ్, డ్రై ఫ్రూట్స్, స్మోక్ బిస్కెట్స్, గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సహాయం తదితర స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఒకవిధంగా బీచ్ ప్రాంగణం మొత్తం వివిధ రకాల వంటకాల సువాసనలతో నిండిపోయి పర్యాటకులను నోరూరించాయి. బీచ్ లో అధిక సంఖ్యలో బిర్యానీ, ఐస్ క్రీమ్ లు స్టాళ్లు ఏర్పాటు చేశారు. రోల్డ్ గోల్డు నగలు, కలంకారి వస్త్రాలు కొనేందుకు స్టాళ్ల వద్ద అధిక సంఖ్యలో మహిళలు బారులుతీరారు.

# స్త్రీలను గౌరవించే రాష్ట్రంలో, మహిళా ద్వేషి జగన్ కు స్థానం లేదు: మాజీమంత్రి ప్రత్తిపాటి

**- జగన్ తక్షణమే సాక్షి టీవీ ఘటనపై రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి : ప్రత్తిపాటి.**

**- తన అవినీతి ఛానల్ లో పనిచేసే బుద్ధిహీనులు చేసిన వ్యాఖ్యలకు జగనే బాధ్యుడు : ప్రత్తిపాటి**

ప్రజాభూమి ప్రతినిధి,చిలుక లూరిపేట:




“ జగన్ కు తొలినుంచీ మహిళలంటే చిన్నచూపే. కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లినే గౌరవించని వ్యక్తి, వారి సంతోషాన్ని జీర్ణించుకోలేని వ్యక్తి ఇతర మహిళల్ని గౌరవిస్తాడు అనుకోవడం దురాశే. అవినీతి సొమ్ముతో పెట్టిన సొంత మీడియా చేతిలో ఉందికదా అని జగన్ ఇష్టమొచ్చినట్టు ప్రవర్తిస్తాను.. గిట్టని వారిని తూలనాడతాను అంటే సహించేది లేదు. రాజధాని మహిళల్ని కించపరిచిన సాక్షి ఛానల్ కు, ఆ టీవీ సిబ్బందికి.. దాని సృష్టికర్త జగన్ కు రాష్ట్ర మహిళలు తగిన బుద్ధి చెప్పాలి. మరోమారు ఏ మహిళ గురించి అయినా చులకనగా మాట్లాడాలంటే భయపడేలా శాస్తి చేయాలి. సృష్టికి మూలమైన స్త్రీమూర్తుల్ని గౌరవించలేని వారు అసలు మనుషులే కారు. నిత్యం స్త్రీలను పూజించి, గౌరవించే భరతమాత ముద్దుబిడ్డల మధ్యన, ముఖ్యంగా రాష్ట్రంలో జగన్ లాంటి మహిళా ద్వేషికి స్థానం లేదు. తన అవినీతి ఛానల్ లో పనిచేసే బుద్ధి హీనులు రాజధాని మహిళలపై చేసిన సంస్కార హీన వ్యాఖ్యలకు ముమ్మాటికీ జగన్మోహన్ రెడ్డే బాధ్యుడు. సాక్షి ఛానల్, పత్రిక సృష్టికర్తగా జరిగిన తప్పుకు నైతిక బాధ్యత వహిస్తూ జగన్ తక్షణమే రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి, రాజధాని మహిళల్ని బేషరతుగా క్షమాపణలు వేడుకోవాలి. విలువలకు తిలోదకాలిచ్చి వ్యక్తిగత ప్రయోజనాలే ధ్యేయంగా వ్యవహరిస్తోన్న జగన్ అవినీతి మీడియాపై కఠిన చర్యలు చేపట్టాలి. సాక్షి ఛానల్.. పత్రిక పుట్టుక నుంచి తగిన విచారణ జరిపి, పత్రికా స్వేచ్ఛ ముసుగులో అడ్డగోలుగా చేస్తున్న దుష్ప్రచారంపై లోతుగా విశ్లేషించాల్సిన బాధ్యత ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేంద్రప్రభుత్వంపైనే ఉంది ” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677